# మనసులో మాట

KANCHARLA | నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. | సంచలన తెలుగు దిన పత్రిక

## అమరావతి

| | | |
|---|---|---|
| ఎన్టీఆర్ | పల్నాడు | కృష్ణ |
| గుంటూరు | బాపట్ల | ప్రకాశం |

గురువారం 4 జూన్ 2026 | పేజీలు 16


## కనకదుర్గ అమ్మవారి సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్

**ఇంద్రకీలాద్రి, మే 3 (మనసులో మాట) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు విజయవాడ ఇంద్ర కీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానాన్ని దర్శించుకున్నారు. దర్శనానికి దేవస్థానికి విచ్చేసిన డిప్యూటీ స్పీకర్ వర్యులను ఆలయ కార్యనిర్వహణ అధికారి సీనా నాయక్, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బొర్రా గాంధీ ..మిగతా3లో





# విజ్ఞాన్స్‌లో గూగుల్ ఏఐ ల్యాబ్
# సాంకేతిక విప్లవం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యారంగంలోనే గుంటూరు లోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది. ఇప్పటి వరకూ దేశంలో ఏ ఒక్క విశ్వ విద్యాలయంలో లేని గూగుల్ ఏఐ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడంతో విద్యారంగంలో అనేక నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టినట్లు అయ్యింది. విద్యార్థులను కేవలం సాంకేతిక పరిజ్ఞాన వినియోగదారులుగానే కాకుండా, భవిష్యత్ సృష్టికర్తలు, ఆవిష్కర్తలుగా తీర్చిదిద్దేందుకు ముందడుగు వేసింది. సమాజం, పరిశ్రమలు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాలనే దిశగా విద్యార్థులు ఆలోచించాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో గూగుల్ ఏఐ ల్యాబ్‌కు నాంది పలికారు. విద్యార్థుల కోసం వివిధ సమస్యాధారిత ప్రాజెక్టులు, పరిశోధనా అంశాలను రూపొందించి వారికి మార్గనిర్దేశం కానుంది. గూగుల్‌తో భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ, ఆవిష్కరణలకు ప్రోత్సాహం, పరిశోధన అవకాశాలు, పరిశ్రమలతో అనుసంధానం వంటి అనేక అవకాశాలు లభిస్తాయని విజ్ఞాన్ విశ్వవిద్యాలయం రూపకల్పన చేసింది.

2

- గూగుల్ క్లౌడ్ ఎడ్యుకేషన్ రీజినల్ హెడ్ నవిషా ప్రభాకర్
- ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేసిన తొలి విశ్వవిద్యాలయం
- గూగుల్ భాగస్వామ్య సంస్థ హెనోటిక్ గ్రూప్ సీఈవో బి. మల్లేశు
- భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉండాలి : విజ్ఞాన్ సంస్థ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
- ఏఐ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి

## సర్రాజు బాలచందర్ మృతి కళా రంగానికి తీరని లోటు: ముత్తవరపు సురేష్ బాబు



**యడ్లపాడు జూన్ 3 (మనసులో మాట):**

ప్రముఖ సంస్కృతి కళా సంస్థ వ్యవస్థాపకులు సర్రాజు బాలచందర్ మృతి కళారంగానికి తీరని లోటు అని వేదిక(తెలుగు నాటక కళాపరిషత్తుల సమ్మేళనం) అధ్యక్షులు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరులోని ఆయన నివాసంలో బుధవారం కన్నుమూశారని వెల్లడించారు. గత మూడున్నర దశాబ్దాలుగా కళారంగానికి బాలచందర్ అందించిన సేవలు అనన్య సామాన్యమైనవని కొనియాడారు. సాం□స్కృతిక, సాహిత్య, నాటక రంగాల అభ్యున్నతికి శ్రమిస్తూ, ఎందరో పేద కళాకారులను ఆర్థికంగా ఆదుకుని వారికి జీవితాన్ని ప్రసాదించిన మానవతావాది బాలచందర్ అని స్మరించుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ..మిగతా3లో



3

## లలిత పీవీఎస్ ఆసుపత్రి వ్యవస్థాపకులను
## అభినందించింది ప్రత్తిపాటి

### నాసిరకం మద్యం అంటగట్టి ప్రజల ప్రాణాలతో
# వైసిపి చెలగాట మాడింది

- లలిత పి వి ఎస్ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు



3

# విజ్ఞాన్‌స్‌లో గూగుల్ ఏఐ ల్యాబ్ సాంకేతిక విప్లవం

- **గూగుల్ క్లౌడ్ ఎడ్యుకేషన్ రీజినల్ హెడ్ నవిషా ప్రభాకర్**
- **ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేసిన తొలి విశ్వవిద్యాలయం**
- **గూగుల్ భాగస్వామ్య సంస్థ హెనోటిక్ గ్రూప్ సీఈవో బి. మల్లేశు**
- **భవిష్యత్ అవసరాలకు సిద్ధంగా ఉండాలి : విజ్ఞాన్ సంస్థ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**
- **ఏఐ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం : సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి**



**గుంటూరు, జూన్ 3 (మనసులో-మాట ప్రతినిధి) :**

రాష్ట్ర విద్యారంగంలోనే గుంటూరు విజ్ఞాన్ విశ్వవిద్యాలయం గూగుల్ ఏఐ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడంతో విద్యారంగంలో అనేక నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టినట్లు అయ్యింది. బుధవారం యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో.. ఈ ల్యాబ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. విజ్ఞాన్ వర్సిటీలో గూగుల్ ఏఐ ల్యాబ్ ప్రారంభోత్సవం ఒక సాధారణ ప్రయోగశాల ప్రారంభం మాత్రమే కాదని, విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులను భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి సిద్ధం చేసే కీలక ప్రయాణానికి నాంది అని గూగుల్ క్లౌడ్ ఎడ్యుకేషన్ రీజినల్ హెడ్ నవిషా ప్రభాకర్ పేర్కొన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, జెమిని ఎంటర్‌ప్రైజ్ ఫర్ ఎడ్యుకేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ''గూగుల్ ఏఐ ల్యాబ్'' ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గూగుల్ క్లౌడ్ ఎడ్యుకేషన్ రీజినల్ హెడ్ నవిషా ప్రభాకర్ మాట్లాడుతూ ఫిన్‌టెక్, ఆరోగ్యరంగం, రోబోటిక్స్, ఇంజినీరింగ్, ఆటోమేషన్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అనేక రంగాల్లో ఏఐ అపార అవకాశాలను సృష్టిస్తోందని పేర్కొన్నారు. అయితే విద్యార్థులను ఇతరుల నుంచి ప్రత్యేకంగా నిలబెట్టేది వారి జిజ్ఞాస, కొత్త విషయాలు నేర్చుకోవాలనే తపన అని వివరించారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయం భవిష్యత్ ఏఐ విద్యకు కేంద్రబిందువుగా ఎదగడంతో పాటు, ప్రపంచ స్థాయి ఆవిష్కర్తలను తయారు చేసే సంస్థగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఈ ల్యాబ్‌ను విద్యార్థులు నిర్భయంగా ప్రయోగాలు చేయడానికి, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేయడానికి, వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుని మరింత వేగంగా ముందుకు సాగడానికి వినియోగించుకోవాలని సూచించారు. గూగుల్‌కు ఈ అవకాశాన్ని కల్పించిన విజ్ఞాన్ యాజమాన్యానికి, నాయకత్వ బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఏఐ స్వీకరణ మరియు సాంకేతిక అభివృద్ధి కార్యక్రమాల్లో గూగుల్



పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలను ప్రభావితం చేస్తూ కొత్త అవకాశాలను సృష్టిస్తోందని, భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో కూడా ఏఐ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాల నుంచి పరిశ్రమల వరకు అనేక రంగాల్లో ఏఐ ఆధారిత పరిష్కారాలు విస్తృతంగా వినియోగంలోకి వస్తున్నాయని తెలిపారు.

### భవిష్యత్ అవసరాలకు సిద్ధం కావాలి :

విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ గూగుల్ ఏఐ ల్యాబ్‌ను కేవలం పేరుకే పరిమితం చేయకుండా, పూర్తిస్థాయిలో కార్యాచరణాత్మకంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. దేశంలోనే పరిశ్రమల్లో శిక్షణ కోసం అధ్యాపకులను పంపిస్తున్న అరుదైన విశ్వవిద్యాలయాల్లో విజ్ఞాన్ ఒకటని పేర్కొన్నారు. విద్యార్థులు, అధ్యాపకుల సామర్థ్యాలను మరింత పెంపొందించేందుకు గూగుల్ ప్రతినిధులు వాస్తవ పరిశ్రమ సమస్యలను (లైవ్ ప్రాబ్లమ్స్) అందించాలని కోరారు. ఆ సమస్యలకు పరిష్కారాలు కనుగొనేందుకు విద్యార్థులు, అధ్యాపకులు కలిసి కృషి చేస్తారని, పరిష్కారం కనుగొనడంలో విఫలమైనా పరవాలేదని, సమస్యలను పరిష్కరించేందుకు చేసే ప్రయత్నమే ముఖ్యమని అన్నారు.

**- విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

### తొలి విశ్వవిద్యాలయం విజ్ఞాన్ కావడం గర్వకారణం :

**గూగుల్ భాగస్వామ్య సంస్థ హెనోటిక్ గ్రూప్ సీఈవో బి. మల్లేశు**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గూగుల్ భాగస్వామ్య సంస్థ హెనోటిక్ గ్రూప్ సీఈవో బి. మల్లేశు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ ఏఐ ల్యాబ్‌ను ఏర్పాటు చేసిన తొలి విశ్వవిద్యాలయం విజ్ఞాన్ కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ఏఐ ల్యాబ్‌తో పాటు పలు సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్, టెక్నాలజీ, మెడిసిన్, ఫార్మాస్యూటికల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్ తదితర అన్ని విభాగాల్లో ఈ కేంద్రాలు విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చనున్నాయని చెప్పారు. గూగుల్ ఏఐ ల్యాబ్‌తో పాటు 'జెమిని ఎంటర్‌ప్రైజ్ ఫర్ ఎడ్యుకేషన్'ను విద్యార్థులు, అధ్యాపకులకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం టీసీఎస్, కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, యాక్సెంచర్, విప్రో వంటి ప్రముఖ ఐటీ సంస్థలు తమ ఉద్యోగులకు అందిస్తున్న గూగుల్ జెమిని ఎంటర్‌ప్రైజ్ డెవలపర్ ఎడిషన్‌ను విజ్ఞాన్ యాజమాన్యం విద్యార్థులు, అధ్యాపకులకు అందిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 3,000కు పైగా సంస్థలు జెమిని ఎంటర్‌ప్రైజ్ వేదికను వినియోగిస్తున్నాయని, అదే వేదికపై శిక్షణ పొందిన విజ్ఞాన్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. అధ్యాపకులు కూడా ఈ వేదికను వినియోగించి బోధన, పరిశోధన, కొత్త విద్యా కార్యక్రమాల రూపకల్పనలో ముందంజలో నిలవవచ్చని తెలిపారు. విజ్ఞాన్ విశ్వవిద్యాలయాన్ని పూర్తిస్థాయి 'ఏఐ ఆధారిత విశ్వవిద్యాలయం'గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడ్మిషన్లు, అకాడమిక్ పరిపాలన, పరీక్షల నిర్వహణ, శిక్షణ-ప్లేస్‌మెంట్లు, పరిశోధన, హాస్టల్ నిర్వహణ, అకౌంటింగ్, ఫీజు సేకరణ తదితర అన్ని వ్యవస్థలను ఏఐ ఆధారంగా రూపుదిద్దే అవకాశాలు ఉన్నాయని వివరించారు.

### ఏఐ కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం :

విజ్ఞాన్ ప్రాంగణాన్ని నిజమైన కృత్రిమ మేధస్సు కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, ఇందుకు విశ్వవిద్యాలయ యాజమాన్యం వందశాతం నిబద్ధతతో పనిచేస్తోందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి పేర్కొన్నారు. గూగుల్ ఏఐ ల్యాబ్‌ను అత్యున్నత సామర్థ్యంతో నిర్వహించి, విద్యార్థులు, అధ్యాపకులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గూగుల్ ఏఐ ల్యాబ్ విద్యార్థులు, అధ్యాపకులకు ప్రాయోగిక (హ్యాండ్స్-ఆన్) శిక్షణ అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ ల్యాబ్ ద్వారా విశ్వవిద్యాలయ మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ ప్రమాణాలకు మరింత చేరువ అవుతాయని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూగుల్ క్లౌడ్ ఎడ్యుకేషన్ రీజినల్ హెడ్ నవిషా ప్రభాకర్, గూగుల్ భాగస్వామ్య సంస్థ హెనోటిక్ గ్రూప్ సీఈవో బి. మల్లేశు, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**- సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి**





# నాసిరకం మద్యం అంటగట్టి ప్రజల ప్రాణాలతో వైసిపి చెలగాట మాడింది

గుంటూరు, జోన్: 3
(మనసులో మాట )



నగర శివారులోని బైపాస్ కూడలి వద్ద అత్యవధునికంగా నిర్మించిన లలిత పి.వి.ఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ను బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కుమార్ సత్య కుమార్ ప్రారంభించారు. రాజధాని నుండి హెలికాప్టర్ ద్వారా తక్కెళ్ళపాడు చేరుకున్నారు. అనంతరం లలిత ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు చేరుకున్నారు. ఇనిస్ట్యూట్స్ అధినేతలు డాక్టర్ రాఘవ శర్మ, డాక్టర్ విజయతో కలిసి ఇనిస్ట్యూట్ను లాంచనంగా ప్రారంభించారు. ఇన్స్టిట్యూట్లోని వివిధ విభాగాలను గుండె,నరాలు, కిడ్నీ,కీళ్లు ఎముకలు తదితర వివిధ విభాగాలకు సంబంధించిన విభాగాల్లో అధునాతన సామాగ్రిని ఎక్విప్మెంట్ను పరిశీలించారు.డాక్టర్ రాఘవ శర్మను డాక్టర్ విజయను అభినందించారు. మారుతున్న భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రోగులకు అత్యాధునిక ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందించేందుకు శ్రీకారం చుట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా కార్పొరేట్ హాస్పటల్ తో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు కూడా ప్రపంచస్థాయి అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు ఇతోధిక చర్యలు తీసుకుంటున్నామని సీఎం చంద్రబాబు నాయుడు వివరించారు. గత వైసిపి హాయంలో వైద్య ఆరోగ్యశాఖ నాశనం అయిపోయిందని, అనారోగ్యాంధ్ర అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వ హాయంలో విక్రయించిన నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యం,ప్రజల ప్రాణాలు గాల్లో దీపాలు అయ్యాయి అన్నారు. నాడు 2019కేసులకి,2024 వైసీపీ దిగిపోయేనాటి కేసులకి వ్యత్యాసమే దీనికి నిదర్శనం అన్నారు.అత్యధికంగా గుండె జబ్బులు కిడ్నీలు లివర్లు దెబ్బతిని పలువురు ప్రజలు విషపూరిత మద్యంతో ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశార. అలాగే మరికొందరు నిర్జీవులు అయ్యారని అన్నారు.ఇటువంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా ప్రజలు ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలన్నారు. ముఖ్యంగా ఎరువులు పురుగుమందులు వంటి వాటిని వినియోగించకుండా సేంద్రియ వ్యవసాయాన్ని సాగుచేసి మంచి ఆహార ధాన్యాలను పండించాలన్నారు. తద్వారా ఆరోగ్య భాగ్యం కలుగుతుందన్నారు. అలాగే యోగ ధ్యానం నిత్యం చేయాల లన్నారు.

# సర్రాజు బాలచందర్ మృతి కళా రంగానికి తీరని లోటు ముత్తవరపు సురేష్ బాబు

(మొదటి పేజీ తరువాయి)

ఇకపై బాలచందర్ పేరిటా ప్రత్యేక అవార్డు...

వామపక్ష భావజాలానికి కట్టుబడిన బాలచందర్, యడ్లపాడు ప్రాంతంతో విడదీయరాని అవినాభావ సంబంధాన్ని కలిగి ఉండేవారని సురేష్‌బాబు గుర్తుచేశారు. ఈ విశిష్ట సేవలకు గుర్తింపుగానే, పుచ్చలపల్లి కళానిలయం, వేదిక సంయుక్తంగా ప్రకటించిన ప్రతిష్టాత్మక 'సుందరయ్య పురస్కారాన్ని' 2025లో ఆయన అందుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. బాలచందర్ ఆశయాలు, ఆయన అడుగుజాడలు మున్ముందు తమకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఆయన స్మృత్యర్థం కళా రంగంలో విశేష సేవలు అందించిన వారికి ఇకపై ప్రతి ఏటా 'వేదిక' తరపున 'బాలచందర్ ప్రత్యేక అవార్డు'ను ప్రదానం చేయనున్నట్లు డాక్టర్ సురేష్‌బాబు ప్రకటించారు.



# ప్రథమ స్థానం సాధించిన రమాదేవి, ఏడుకొండల ఎడ్ల జత

నాదెండ్ల జూన్ 3 మనసులో మాట

న్యూ క్యాటగిరిలో ప్రథమ స్థానం సాధించిన ఎర్లపాడు ఎడ్ల జత : మండలంలోని ఇర్లపాడు,గ్రామానికి చెందిన మాజీ సర్పంచి మంగు రమాదేవి, ఏడుకొండలు ఎడ్ల జత నంద్యాల జిల్లా సంధ్యమాల గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి జాతీయస్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నారు. న్యూ క్యాటగిరి విభాగంలో 14 జతల ఎడ్లు పాల్గొనగా మంగు రమాదేవి, ఏడుకొండలకు చెందిన ఎడ్ల జత 4,283.4 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నాయి. 70 వేల రూపాయల నగదు తో పాటు షీల్డ్ అందజేశారు. ఏప్రిల్ నెలలో జరిగిన మదమంచి పాడు తిర్నాల సందర్భంగా ఆ గ్రామంలో నిర్వహించిన బండలాగుడు పోటీలలో 10 జతలు ఎడ్లు పాల్గొనగా రమాదేవి, ఏడుకొండలు ఎడ్ల జత 47 67 దూరం బండలాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. ఇటీవల నిర్వహించిన రెంటచింతల , దుర్గి, నాదెండ్ల, మేళ్లచెరువు గ్రామాల్లో జరిగిన పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి నగదు తో పాటు షీల్డ్ కూడా కైవాసం చేసుకున్నాయి. రమాదేవి, ఏడుకొండలు గత 30 సంవత్సరాలు నుండి ఒంగోలు జాతి పందెపు ఎడ్లను పోషిస్తూ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో పలు పోటీలలో పాల్గొని ప్రథమ స్థానం కైవసం చేసుకుంటున్నాయి. ఈ రోజుల్లో పందెం ఎడ్లను పోషించడం రైతులకు కత్తి మీద స్వాముగా మారింది. గతంలో నాదెండ్ల, సాతులూరు గ్రామాల్లో ఒంగోలు జాతి ఎడ్లను పోషించి పలు పోటీల్లో పాల్గొనగా ఇప్పుడు ఆ రెండు గ్రామాల్లో పందిపోయెట్లు కనుమరుగయ్యాయి. ప్రస్తుతం ఇర్లపాడు మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామాలలోనే పందెపు ఎడ్లను పోషిస్తున్నారు.

# ఆర్కే టౌన్ షిప్ అధినేత ఎమ్మెల్యే కొండయ్యకి అభినందనలు

చీరాల జూన్ 3 ( మనసులో మాట)

ఆర్కె టౌన్షిప్ స్థాపించి జూన్ మూడవ తేదీకి 34 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంస్థ అధినేత శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యకి స్థానిక పార్టీ నేతలు అభినందనలు తెలియజేశారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులు కేకు కట్ చేసి ఎమ్మెల్యేకి అభినందనలు తెలియజేయడం జరిగింది. 1992వ సంవత్సరం జూన్ మూడవ తేదీన స్థాపించిన ఆర్కే టౌన్షిప్ ఐదు పట్టణాలలో 185 లేఅవుట్స్ ద్వారా వెయ్యి ఎకరాలు సేకరించి 4500 మంది కస్టమర్స్ కలిగివున్న ఆర్కే టౌన్షిప్ భవిష్యత్తులో మరింతగా అభివృద్ధి చెందాలని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనాటి అభినందన కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ మించాల సాంబశివరావు, కీర్తి వెంకట్రావు, జింగిలి రామారావు, పండ్లూరు జగదీష్, విజయ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# కనకదుర్గ అమ్మవారి సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్

(మొదటి పేజీ తరువాయి)

పండితులు ఆలయ మర్యాదలతో గణ స్వాగతం పలికారు. తదానంతరం రఘురామకృష్ణంరాజు అమ్మవారినీ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అయిన అనంతరం ఆలయ మండపంలో రఘురామకృష్ణం రాజు వారికి వేద మంత్రాలతో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. డిప్యూటీ స్పీకర్కు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బొర్రా గాంధీ అమ్మవారి శేష వస్త్రాన్ని సమర్పించగా ఆలయ కార్య నిర్వహణ అధికారి శీనా నాయక్ అమ్మవారి తీర్థ,ప్రసాదాలతో పాటు అమ్మవారి చిత్రపటాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజుకు అందజేశారు.



# లలిత పీవీఎస్ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి ప్రత్తిపాటి

చిలకలూరిపేటజూన్03
(మనసులోమాట)

గుంటూరులో నూతనంగా నిర్మించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం అయిన లలిత పీవీఎస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కార్యక్రమంలో మాజీమంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని డాక్టర్ రాఘవ శర్మ ని సన్మానించి ఆసుపత్రి ను సందర్శించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గుంటూరు నగరంలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో, వైద్య సేవలకు కొత్త కేంద్రంగా 'లలితా పీవీఎస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్' హాస్పిటల్ నిలిచిందన్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య మౌలిక సదుపాయాలు, ప్రపంచ స్థాయి వైద్య సేవలు మరియు సౌకర్యాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఇంతటి అత్యాధునిక హాస్పిటల్ ను గుంటూరు నగరం నందు ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ఇండియాలోనే మొట్టమొదటి అత్యాధునిక ఎమ్ఆర్ఐ స్కాన్ ఇక్కడికి తీసుకొచ్చారని,ఈ సందర్భంగా ఆయన నూతన ఆసుపత్రి యాజమాన్యానికి, వైద్య బృందానికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఆయన కొనియాడారు.





# హెల్తీ సిటిజన్స్‌తోనే వెల్తీ నేషన్ నిర్మాణం

- **ఇంటి దగ్గరకే అత్యుత్తమ వైద్య సేవలు అందించేలా 'సంజీవని**
- **కార్పోరేట్ ఆస్పత్రుల్లో యోగా శిక్షణకు ప్రత్యేక సెల్**
- **యూరియా వాడకం తగ్గితే మెరుగ్గా ప్రజారోగ్యం**
- **లలితా పీవీఎస్ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**గుంటూరు, జూన్ 3 (మనసులో మాట):**

హెల్తీ సిటిజన్సే.. వెల్తీ నేషన్ నిర్మించగలరని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనలో ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చామని సీఎం తెలిపారు. బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుంటూరు జిల్లాలో పర్యటించారు. లలితా పీవీఎస్ హాస్పటల్‌ను ప్రారంభించి, పరిశీలించారు. 600 పడకలతో అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన లలితా ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. మొత్తంగా 32 విభాగాలకు సంబంధించి ఒకేచోట వైద్య సేవలు అందించేలా ఆస్పత్రిని నిర్మించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. లలిత ఆస్పత్రి ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన సేవలు అందాలని సీఎం ఆకాంక్షించారు. ఆస్పత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ సహా పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... 'ఆరోగ్యానికి మించిన ఆస్తి ఉండదు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నవారే నిజమైన ధనవంతులు. వేల కోట్ల రూపాయలున్నా, భవంతులు ఉన్నా, ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదు. ప్రభుత్వం త్వరలో సంజీవని ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనుంది. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టును చిత్తూరు జిల్లాలో అమలు చేస్తున్నాం. ఇది కంప్లీట్ హెల్త్ కేర్ ప్రోగ్రాం. ప్రతీ ఒక్కరికి డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకొస్తున్నాం. అత్యుత్తమ వైద్య విధానాలను ప్రజల ఇళ్ల దగ్గరకే అందుబాటులోకి తెచ్చేలా సంజీవని పని చేస్తుంది. ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానాన్ని అమలు చేస్తున్నాం. 42 రకాల వైద్య పరీక్షలు ఇంటి దగ్గరే చేస్తాం. ఏ మందులు వేసుకోవాలి, ఎప్పుడు ఆసుపత్రులకు రావాలనే అంశాలను కూడా సంజీవని ద్వారా ప్రజలకు గైడ్ చేస్తాం. త్వరలో యూనివర్సల్ హెల్త్ పాలసీ తీసుకొస్తున్నాం. ఒకొక్కరికి రూ.2.50 లక్షల విలువైన వైద్యం ఉచితంగా అందిస్తాం.' అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి రాకూడదు..**

'తినే తిండి, మన పరిసరాలు, మన ఆలోచనా విధానం చాలా ముఖ్యం. ప్రభుత్వం ఎన్ని వైద్య సేవలు అందించినా, ఆసుపత్రులు కట్టినా ప్రజలు సరైన ఆహార నియమాలు పాటించాలి. అప్పుడే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు. మంచి అలవాట్లు, ఆహారం, వ్యాయామం ఆరోగ్యానికి పనికొస్తాయి. ఫుడ్ మెడిసిన్... కిచెన్ ఫార్మసీ. మనం తినే ఆహారమే మనల్ని రక్షిస్తుంది. ఒకప్పుడు కావాల్సిన పంటలను ఎరువులు లేకుండా పండించారు. కానీ ఈ రోజు మొత్తం యూరియా వాడుతున్న ఆహారం తీసుకుంటున్నాం. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. తెలిసీ తెలియక ఎక్కువగా క్రిమి సంహారక మందులు వినియోగిస్తున్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం కారణంగా చాలా మందికి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. ప్రజల జీవితాలతో చెలగాటమాడారు.' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**రాష్ట్రంలో అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందిస్తాం..**

'హైదరాబాద్‌లో ఒకప్పుడు నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులతో పాటు ఇతర చిన్న ఆసుపత్రులు మాత్రమే ఉండేవి. హైదరాబాద్‌లో మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు... నాడు హెల్త్ టూరిజాన్ని ప్రమోట్ చేశాం. దేశంలో ఎక్కడి నుంచైనా ఇప్పుడు హైదరాబాద్ వచ్చి ట్రీట్మెంట్ చేయించుకునే పరిస్థితి నెలకొంది. ఏపీని అదే స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. బెస్ట్ హాస్పటళ్లను రాష్ట్రానికి రప్పిస్తున్నాం. టెక్నాలజీతో వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నాం. హైదరాబాద్ తరహాలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు... మెరుగైన వైద్య చికిత్సల కోసం అమరావతికి వచ్చేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. కార్పొరేట్ ఆస్పత్రుల్లో యోగా శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలి. ప్రజలకు వైద్యారోగ్య సేవలు అందించే విషయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ చక్కగా పని చేస్తున్నారు. టెక్నాలజీని వైద్యారోగ్య రంగానికి అనుసంధానం చేసేలా సత్యకుమార్ యాదవ్ కృషి చేస్తున్నారు. ఇక లలితా హాస్పటల్స్ ఇక్కడ ఆస్పత్రిని ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం. హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల్లో కాకుండా... అమరావతిలో ఆస్పత్రిని నెలకొల్పిన యజమాన్యాన్ని అభినందిస్తున్నాను. దశాబ్దాలుగా వైద్య రంగంలో లలితా గ్రూప్ ఉంది. గుంటూరులో ఇలాంటి అత్యాధునిక ఆసుపత్రిని ప్రారంభించుకోవడం సంతోషకరం. బ్రాండ్ ఎస్టాబ్లిష్ చేస్తే దానికి తిరుగుండదు అనడానికి లలితా ఆసుపత్రి ఒక నిదర్శనం. ప్రజల్లో నమ్మకం, విశ్వసనీయత కలగాలి... అప్పుడే ఏ వ్యవస్థకైనా మనుగడ. ఏడు ఎకరాల్లో 600 పడకలతో లలితా ఆసుపత్రి ఏర్పాటైంది. 32 విభాగాలకు సేవలందించే ఏకైక సెంటర్. కార్డియాలిజీ, న్యూరాలజీ, జాయింట్ రీప్లేస్మెంట్ వంటి సేవలను ఇక్కడ అందిస్తారు. ల్యాండ్ మార్క్ సంస్థగా లలితా ఆసుపత్రి మారుతుంది.' అని ముఖ్యమంత్రి అన్నారు.

# బాబు షూరిటీ కాదు.. మోసం గ్యారెంటీ: కోన రఘుపతి

**బాపట్ల, జూన్ 3 మనసులో మాట:**




ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బాపట్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి విమర్శించారు. బుధవారం బాపట్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "బాబు షూరిటీ" పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఇప్పుడు "మోసం గ్యారెంటీ"గా మారారని ఆరోపించారు.

రెండు సంవత్సరాల పాలనలో ప్రభుత్వం చేసిన ఘనత అప్పులు చేయడమే తప్ప ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయలేదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం ద్వారా ప్రజలకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేరని హామీలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 4వ తేదీన మండల కేంద్రాల్లో "బాబు రెండు సంవత్సరాల వెన్నుపోటు" పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 12వ తేదీన బాపట్ల పట్టణంలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టనున్నట్లు వెల్లడించారు.

చంద్రబాబు హామీలను నమ్మి మోసపోయామని భావిస్తున్న ప్రతి ఒక్కరూ ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ నిరసనను తెలియజేయాలని కోన రఘుపతి పిలుపునిచ్చారు.



## అగ్ని ప్రమాద బాధితులకు సమతా ఫ్రెండ్స్ చేయూత

**తెనాలి జూన్03 (మనసులో మాట)**

గత నెలలో అంగలకుదురు గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు సమతా ఫ్రెండ్స్ అధ్యక్షులు గుమ్మడి నారాయణ ఆధ్వర్యంలో రైస్ కుక్కర్లు, బియ్యం, కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా గుమ్మడి నారాయణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి సమతా ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, నాగభూషణం, జవ్వాజి శివనాగ వరప్రసాద్ అండ్ బ్రదర్స్, మహమ్మద్ రఫీ, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధిలో ప్రజల్ని భాగస్వాముల్ని చేయండి : ప్రత్తిపాటి

- **ప్రజల సహకారం, ప్రత్యామ్నాయ వనరుల వినియోగంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం.**
- **ఘన వ్యర్థాల సేకరణ, నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతలో ప్రజలు పాలుపంచుకునేలా ప్రత్యేక విధివిధానాలు రూపొందించండి.**
- **రోడ్లు, డ్రైనేజ్ లు, పార్కులు, ఆటస్థలాలు, శ్మశానవాటికలు, వీధిదీపాలు, తాగునీటి సరఫరాపై ఎప్పటికప్పుడు ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకోండి.**

**చిలకలూరిపేటజూన్03(మనసులోమాట):** పట్టణాభివృద్ధిలో ప్రజల్ని భాగస్వాముల్ని చేయాలని, వారి ఆలోచనలు, అభిప్రాయాలకు అనుగుణంగా అభివృద్ధి జరగాలని, అదేవిధంగా వ్యర్థాల సేకరణ, నిర్వహణ... పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంలోనూ వారి భాగస్వామ్యం ఉండేలా చూడాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు.

బుధవారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణాభివృద్ధిపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. సమీక్ష అనంతరం ప్రత్తిపాటి పట్టణంలోని 38వ వార్డు, ఎన్టీఆర్ కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్ని స్వయంగా పరిశీలించారు.

**చేసే అభివృద్ధితో ప్రజల్లో గుర్తింపు.. ప్రభుత్వ కృషికి సార్ధకత లభించాలి**

పట్టణ సమగ్రాభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రభుత్వం అందించే నిధుల్ని సద్వినియోగం చేసుకోవడంలో, ప్రజల అవసరాలు తీర్చడంలో అన్ని విభాగాలు పోటీ పడాలని ప్రత్తిపాటి సూచించారు. నివాసాలున్న చోటే రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టాలని, ప్రజలకు ఉపయోగపడితేనే అధికారుల కష్టం, ప్రభుత్వ కృషికి తగిన గుర్తింపు, సార్ధకత లభిస్తాయన్నారు. రోడ్లు, డ్రైనేజ్ లు, పార్కులు, ఆటస్థలాలు, వీధిదీపాలు, తాగునీటి సరఫరా ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. అన్ని మతాల శ్మశాన వాటికల ఆధునీకరణ పనులు వేగంగా నిర్దేశిత గడువులోపే పూర్తి కావాలన్నారు. తాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలు పదేపదే పునరావృతం కావడానికి వీల్లేదని, ఆర్.డబ్ల్యూఎస్ విభాగం దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు అందాలని, తదనుగుణంగా యంత్రాంగం నిబద్ధత, ముందుచూపుతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. రోడ్లపై, కాలువల్లో ఎక్కడా చెత్త కనిపించకూడదని, బాధ్యతరాహిత్యంగా వ్యవహరించే పౌరులు, దుకాణదారుల ఆలోచనల్లో మార్పు వచ్చేలా చూడాలన్నారు. 15వ ఆర్థిక సంఘం, మైనింగ్ గ్రాంట్ నిధులతో బాగా దెబ్బతిన్న రోడ్లు, కాలువల మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోటే కొత్తవి నిర్మించాలని చెప్పారు. అభివృద్ధి పనులు పూర్తయిన వెంటనే ఎలాంటి ఆలస్యం లేకుండా వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సమీక్ష సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరిబాబు , డిఇ అబ్దుల్ రహీమ్, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, జంగా వినాయకరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు

**బాపట్ల, జూన్ 3 మనసులో మాట:** చేయి కోల్పోయిన దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులను అందించేందుకు రెడ్ క్రాస్ మరియు రోటరీ సంస్థలు సంయుక్తంగా ముందుకు వచ్చాయని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశ మందిరంలో "లెట్స్ ఎక్స్‌ప్లోర్" నినాదంతో రూపొందించిన గోడపత్రికలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేయి లేని దివ్యాంగులు కృత్రిమ చేతుల కోసం 9346911199 మరియు 9885674767 ఫోన్ నంబర్లకు సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

రిజిస్ట్రేషన్ చేసుకున్న అర్హులైన దివ్యాంగులకు ఆగస్టు 8వ తేదీన గుంటూరులో ఉచితంగా కృత్రిమ చేతులను అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని చేయి కోల్పోయిన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కార్యక్రమంలో బాపట్ల రెడ్ క్రాస్ చైర్మన్ నారాయణ బట్టుతో పాటు రెడ్ క్రాస్ సభ్యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# పోలీస్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కోటేశ్వరరావు మృతి

**బాపట్ల జూన్ 3 మనసులో మాట:** పోలీస్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బందిని కోల్పోవడం చాలా బాధాకరమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. జూన్ 2వ తేదీన బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కందుకూరి కోటేశ్వరరావు మృతి పట్ల ఆయన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

కందుకూరి కోటేశ్వరరావు బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుండి పోలీస్ బ్యాండ్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ శాఖకు విశేష సేవలు అందించారు. జూన్ 2వ తేదీన ఆయన మరణించిన విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ , మృతుడు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి అయినప్పటికీ మానవతా దృక్పథంతో అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం పోలీస్ వెల్ఫేర్ ఫండ్ నుండి రూ.15,000/లను వారి కుటుంబ సభ్యులకు అందజేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఎస్పీ ఆదేశాల మేరకు అడ్మిన్ ఆర్ఐ షేక్.మౌలుద్దీన్ బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో కందుకూరి కోటేశ్వరరావు భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం జిల్లా పోలీస్ యంత్రాంగం తరపున మృతుని కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.15,000/ నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# పచ్చి రొట్టె ఎరువుల విత్తనాలు 50%సబ్సిడీపై పంపిణి

**రేపల్లె జూన్3మనసులోమాట**

రేపల్లె మండలంలోని బేతపూడి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వారి ఆధ్వర్యంలో "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, సేంద్రియ మరియు సమతుల్య ఎరువుల వినియోగం, అలాగే వ్యవసాయ శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకు ఎరువులను వినియోగించడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి రైతులకుఅవగాహన కల్పించబడింది.




ఈ సందర్భంగా రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకొని, వాటి ఫలితాల ఆధారంగా మాత్రమే ఎరువులు వినియోగించాలని సూచించారు . అధికంగా రసాయన ఎరువుల వినియోగం వల్ల నేల సారం తగ్గిపోవడం, ఉత్పాదకతపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాల గురించి రైతులకు వివరిం చారు .అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా రేపల్లె మార్కెట్ యార్డ్‌లోని రైతు సేవా కేంద్రం ద్వారా ఇన్‌చార్జ్ ఏ.డి.ఏ. వి రమేష్ బాబు ఆధ్వర్యంలో రైతులకు పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు 50 శాతం రాయితీపై పంపిణీ చేయబడుతుందని g. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పచ్చిరొట్ట పంటలను సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవాలని సూచించారు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.




# మంగళగిరి మెగా జాబ్ మేళా పోస్టర్ విడుదల

- **మంత్రి నారా లోకేష్ చొరవతో జూన్ 5న మెగా జాబ్ మేళా,950 మందికి పైగా ఉపాధి అవకాశాలు**

**మంగళగిరి, జూన్ 3(మనసులో మాట ):**

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవతో మంగళగిరిలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను మంగళగిరితాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అలీం బాషా ఆవిష్కరించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 5వ తేదీన మంగళగిరిలోని వి.జే. జూనియర్ కాలేజీలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా 950 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. ఈ నెల 5 వ తేదీ ఉదయం 9.00గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు వి.జే. జూనియర్ కాలేజీ, మంగళగిరి వేదికగా జాబ్ మేళా జరగనుందని తెలిపారు, నైపుణ్యం పోర్టల్ ద్వారా అలాగే, జాబ్ మేళా ప్రాంగణంలోనే ప్రత్యక్ష రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదనపు వివరాల కోసం 8074597926, 7780588993 నంబర్లను సంప్రదించవలసినదిగా కోరారు.

## నేడు ముప్పాళ్ళలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు, నిరసన కార్యక్రమం

**సత్తెనపల్లి జూన్ 3 (మనసులో మాట)**



అబద్ధపు హామీలతో ప్రజలను చంద్రబాబు వెన్నుపోటు పొడిచి నేటికి రెండేళ్లు అయిందని, దానికి నిరసనగా వైఎస్ఆర్సిపి చేపట్టే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డా. గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి పిలుపునిచ్చారు. ముప్పాళ్ళ మండల కేంద్రంలో ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటలు నెరవేర్చకుండా కూటమి ప్రభుత్వం చేసే అరాచకాలను ప్రజలకు తెలియజేసే అందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ నెల నాలుగు నుండి 8 వరకు ఆయా కార్యక్రమాల ద్వారా కూటమి అరాచక విధానాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు.అనంతరం బూత్ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులతో సమావేశం పాల్గొంటామని తెలిపారు.





# తాగునీటి చెరువులు పరిశీలించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేటజూన్03(మనసులోమాట):**

ప్రజల తాగునీటి అవసరాలు తీర్చే నిర్వహణ, సంరక్షణలో ఎక్కడా అలసత్వాన్ని సహించబోనని, సకాలంలో స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు నిరంతం అందించాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం ఆయన పట్టణ శివార్లలోని 52 ఎకరాల టిడ్కో ప్రాంగణం సమీపం లోని పాత, కొత్త తాగునీటి చెరువుల్లో జరుగుతున్న వాటర్ పంపింగ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ, ప్రజలకు స్వచ్ఛమైన, పరిశుభ్రమైన మంచినీరు అందించాలని, ఎప్పటికప్పుడు చెరువుల్లోని వ్యర్థాలు, పాచిని తొలగిస్తూ, క్లోరినేషన్ చేయాలని అధికారుల్ని ఆదేశించారు. వేసవి తర్వాత సకాలంలో వర్షాలు పడితే నీటి వినియోగం కొంత తగ్గుతుందని, అలా కాని పక్షంలో ఇప్పటిలానే అప్పుడుకూడా ప్రజలకు రెండుపూటలా తాగునీరు అందించాలని ప్రత్తిపాటి సూచించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, కొత్త కోటేశ్వరరావు, గట్టినేని విజయ్ సాయి, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన ప్రభుత్వాన్ని దించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారు

- **ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో వైఫల్యం**
- **ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదు ప్రజలకు సమాధానం చెప్పలి**
- **డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో సీఎం చంద్రబాబు దిట్ట**


**రేపల్లె జూన్3మనసులోమాట**



అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయిన ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కూ టమి నాయకులు ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదని రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పీటా నాగ మోహన్ కృష్ణ అన్నారు. ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాముపజలకు ఇచ్చిన మాటను నెరవేర్చకుండా అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ప్రజలకు తెలియజేసేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల నాలుగో తేదీ నుండి 8వ తేదీ వరకు కూటమి ప్రభుత్వం చేస్తున్న అ రా చకాలను ప్రజలకు తెలియజేస్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు ఇప్పటికే రాష్ట్ర ప్రజలు ఓటమి ప్రభుత్వం యొక్క అరాచక విధానాలను ప్రజలను మోసం చేస్తున్న విధానాన్ని మోసపు మాటలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో కూటమి నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు నాలుగో తేదీ నుండి జరిగే కార్యక్రమాలకు వైఎస్ఆర్సిపి శ్రేణులు విరిh విగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్మోహన్ పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు మండల కన్వీనర్ మేడికొండ అనిల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లు చిత్రాల ఓబేదు చి మట బాలాజీ జిల్లా అధికార ప్రతినిధి కె వి కృష్ణారెడ్డి చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పట్టాం శ్రీనివాసరావు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నాగార్జున సాగర్ కాలువల మరమ్మతులకు రూ. 42.19 కోట్లు మంజూరు చేసిన ఏపీ ప్రభుత్వం

**విజయపురిసౌత్, జూన్ 03 ( మనుసులో మాట ) :**



నాగార్జున సాగర్ కాలువల ఆధునీకరణ, నిర్వహణ దిశగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 202627 ఆర్థిక సంవత్సరానికి గాను కాలువల పరిధిలో చేపట్టనున్న అత్యవసర పనుల కోసం రూ. 42.19 కోట్ల నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నిధులతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద మొత్తం 578 ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనులను చేపట్టనున్నారు. ఇందులో భాగంగా కింది కీలక పనులను పూర్తి చేయాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు కాలువల బలోపేతం బలహీనంగా ఉన్న కాలువ గట్లను ఆధునీకరిస్తారు.డీసిల్టింగ్ పనులు కాలువల్లో పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగిస్తారు.నీటి నియంత్రణ నీటి సరఫరాను క్రమబద్ధీకరించే నియంత్రణ వ్యవస్థలను మెరుగుపరుస్తారు.మరమ్మతులు: కాలువలకున్న గేట్లు, షట్టర్లకు అవసరమైన రిపేర్లు చేస్తారు.బ్యాంకుల పటిష్టీకరణ: గండ్లు పడకుండా కాలువ ఒడ్డులను పటిష్టం చేస్తారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల గుంటూరు, పల్నాడు, ప్రకాశం తదితర జిల్లాల పరిధిలోని లక్షలాది మంది రైతులకు పెద్ద ఉపశమనం కలగనుంది. సాగునీటి సరఫరాలో ఉన్న అడ్డంకులు తొలగిపోవడంతో, చివరి ఆయకట్టు వరకు నీరు సమర్థవంతంగా చేరుతుందని, దీనివల్ల రాబోయే పంట కాలంలో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

# నిధుల దుర్వినియోగం విచారణకు కారంపూడి గ్రామ కార్యదర్శి గైర్హాజరు

**కారంపూడి, జూన్ 3, (పల్నాడు జిల్లా) మనసులో మాట :-**

మండల కేంద్రమైన కారంపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశాడని నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన మంగలపూరు శ్రీనివాసులు పెట్టిన ఫిర్యాదు పై విచారణకు వచ్చిన పల్నాడు జిల్లా డి, ఎల్,పి,ఓ, బబ్రు నాయక్,కారంపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో మరొక నోటీసును అతని వాట్సాప్ కు పంపించి వెనుతిరిగారు . వివరాల్లోకి వెళితే గ్రీన్ అంబాసిడర్లకు గౌరవ వేతనం అందించలేదని గతంలోనే పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లకు ఫిర్యాదు చేయగా,వారు గ్రామ కార్యదర్శి , గ్రీన్ అంబాసిడర్లతోను సమావేశం ఏర్పాటు చేయించి, ఇరువర్గాల వాదనలను వినిన తర్వాత, అప్పటివరకు గ్రీన్ అంబాసిడర్లకు ఇవ్వవలసిన 34 నెలల గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని ఆదేశాలు ఇవ్వటంతో అప్పటికి అందుబాటులో ఉన్న నిధులద్వారా గ్రీన్ అంబాసిడర్ల 25 నెలల గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లింపు చేశారు. అప్పటికే ఇంకా బాకీ ఉన్న 9 నెలల గౌరవ వేతనాన్ని కూడా వెంటనే చెల్లించాలని కలెక్టర్ కారంపూడి గ్రామ కార్యదర్శికి హెచ్చరిక జారీ చేసి



పంపించారు. అయితే ఆ తొమ్మిది నెలలు మరలా గడిచిన ఆరు నెలలు మొత్తం 15 నెలల జీతం బకాయిలుగానే మిగిలిపోయింది.

ఇప్పుడు మంగలపూరు శ్రీనివాసులు పెట్టిన ఫిర్యాదు మేరకు పంచాయతీ నిధులలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి ఒక్క గ్రీన్ అంబాసిడర్లకు మాత్రమే గౌరవ వేతనం చెల్లించవలసి ఉండగా, శానిటేషన్ సిబ్బందికి కూడా 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి జీతాలు చెల్లించుటకు డబ్బులు డ్రా చేసినట్లుగా రికార్డుల ద్వారా శ్రీనివాసులు ఆరోపించియున్నారు. గ్రామ కార్యదర్శి వద్ద కాంట్రాక్ట్ పద్ధతి పై పనిచేస్తున్న వ్యక్తి పేరుతో 212026వ తేదీన 10 లక్షల 20,000, రూపాయలను శానిటేషన్ సిబ్బంది జీతాల నిమిత్తం అనియు, 1392025వ తేదీన 9,18,000 రూపాయలను గ్రీన్ అంబాసిడర్స్ గౌరవ వేతనాల కొరకు డ్రా చేసినట్లుగాను, 23 92025వ తేదీన నీటి పనుల నిమిత్తమని 7,50,000 రూపాయలను బ్యాంకు నుండి విత్ డ్రా చేసినట్లుగా ఆధారాలతో శ్రీనివాసులు ఫిర్యాదు చేసి ఉన్నాడు.

అయితే గ్రీన్ అంబాసిడర్లకు నేరుగా వారి అకౌంట్లోనే చేయవలసిన గౌరవ వేతనాన్ని తన అనుచరులు చేత విత్ డ్రా చేపించటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అధీ కాక గ్రీన్ అంబాసిడర్ల గౌరవ వేతనం కొరకని డ్రా చేసిన డబ్బులు 9లక్షల 18000 రూపాయలు, కానీ గ్రీన్ అంబాసిడర్లకు అప్పుడు ఇచ్చిన వేతనాలు మొత్తం కలిపి రెండు లక్షల 50 వేలు మాత్రమే మరి మిగతా 6,68,000 రూపాయలు ఏమయ్యాయని ప్రశ్నిస్తున్నారు. మరియు వాటర్ వర్క్స అని డ్రా చేసిన 7 లక్షల 50 వేల రూపాయలు ఏమయ్యాయని ఫిర్యాదుదారుడు శ్రీనివాసులు ప్రశ్నిస్తున్నాడు. గ్రామపంచాయతీలో నిధులు లేవని కలెక్టర్ వారిని కూడా కారంపూడి గ్రామ కార్యదర్శి తప్పుదారి పట్టించి తొమ్మిది లక్షల 18 వేల రూపాయలను డ్రా చేసి కేవలం రెండు లక్షల 50 వేల రూపాయలను మాత్రమే గ్రీన్ అంబాసిడర్ల గౌరవ వేతనాన్ని ఇచ్చి 6,68,000 రూపాయలను గ్రామ కార్యదర్శి దుర్వినియోగం చేసినట్లుగా స్పష్టంగా అర్థమవుతుందన్నారు . ఇవే కాకుండా కారంపూడి గ్రామపంచాయతీలో దాదాపుగా ఒక కోటి 50 లక్షల వరకు అవినీతి జరిగిందని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్న, దినపత్రికలలో అవినీతి ఆరోపణలపై ప్రచురించిన పంచాయతీ డిపార్ట్మెంట్ ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తించటం వల్లనే ఈ విధంగా విచ్చలవిడిగా నిధులు దుర్వినియోగం జరిగిందని కారంపూడి పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ ఉన్నత అధికారులు మంగలపూరు శ్రీనివాసులు చేసిన ఫిర్యాదుపై స్పందించి ఎట్ట కేకలకు విచారణ చేపట్టినందుకు కారంపూడి పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి సొంతానికి ఉపయోగించుకొని ప్రజలకు అందవలసిన అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకొని,నిధులు దుర్వినియోగం చేశాడని వచ్చిన అభియోగాలపై విచారణ జరిపించి, గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# దళారుల చేతిలో మోసపోతున్న ఆక్వా రైతులు

- **దళారులకు కొమ్ముకాస్తున్న కూటమి నాయకులు**
- **అవునునయులకే మత్స్యకార భరోసా ఇచ్చిన కూటమి ప్రభుత్వం**

**రేపల్లె (నిజాంపట్నం )జూన్ మనసులోమాట**

రాత్రి పగలు ఎండనక వాననక అనేక కష్టాలకు ఓర్చి పండించిన ఆక్వా ఉత్పత్తులను దళారులు మోసం చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని వైఎస్ఆర్సిపి రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీఠ నాగమోహన్ కృష్ణ అన్నారు బుధవారం నిజాంపట్నం మండలం, కొత్తపాలెం గ్రామంలో చేపలు రొయ్యలు పెంపకాన్ని జీవనాధారంగా చేసుకున్న ఆక్వా రైతులను రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ పరామర్శించారు ఈ సందర్భంగా ఆక్వారైతు లతో మాట్లాడి వారు ఈ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకుల అండతండాలతో దళారులు ఆక్వా రైతులను మోసం చేస్తున్నారు అని అన్నారు ఇటీవల కూటమి ప్రభుత్వం మత్స్యకారు భరోసా వారి అనునయులకే అందజేశారని వేలాదిమందికి మత్స్యకారు భరోసా అందించడంలో వైఫల్యం చెందారన్నారు ప్రధానంగా కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ సబ్సిడీ నిలిపివేత తో రైతులపై భారం పడిందాన్నారు రాత్రి సమయం లో కరెంటు కోతలతో చెరువులలో నష్టం



వాటిల్లుతుందన్నారు దీనికి తోడు పెరిగిన మేత ధరలు గిట్టుబాటు ధర లేకపోవడం. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు ఆక్వా రైతులను పరామర్శించిన అనంతరం నేను మాట్లాడుతూ గత మన ప్రభుత్వంలో విద్యుత్ సబ్సిడీ తో చేయూతను అందించినది యూనిట్ కు 2/ విద్యుత్ సబ్సిడీ అందించిన విషయం ఆక్వా రైతులకు గుర్తు చేశారు గతంలో గిట్టుబాటు ధరలు ఉండేవి అదేవిధంగా ఆక్వా రైతులు చేపలు రొయ్యలు అమ్ముకునే విధంగా ఫిష్ ఆంధ్ర పేరుతో సెంటర్లో ఏర్పాటు చేశారుఅని తెలియజేశారు ఇలా అయితే ఆక్వారంగం పూర్తిగా కుదేలవుతుందని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని పీటా నాగమోహన్ కృష్ణ గారు హెచ్చరించారు. ఆక్వారంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇబ్బందులు మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేసారు కొత్తపాలెం మాజీ సర్పంచ్ కొక్కిలిగడ్డ రవి గ్రామ పార్టీ అధ్యక్షులు చిప్పల రామారావు రాష్ట్ర సెక్రటరీ యార్లగడ్డ మదన్ మోహన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిమట బాలాజీ రేపల్లె పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావురూరల్ మండల కన్వీనర్ మేడికొండ అనిల్ మరియు నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.



# అనుపాలెం గ్రామంలో డీబీఆర్సీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు అవగాహనా సదస్సు

- **బడి పిలుస్తుంది కార్యక్రమం**

**రాజుపాలెం, జూన్ 3 మనసులో మాట**

రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్(డీబీఆర్సీ)ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు ఎండల తీవ్రతపై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి డీబీఆర్సీ ఏరియా కోఆర్డినేటర్ కోటి రత్నం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కోటి రత్నం మాట్లాడుతూ...ఎండల సమయంలో ఉపాధి హామీ కూలీలు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ వెంకటేశ్వర్లు ప్రభుత్వం సూచించిన జాగ్రత్తలను పాటించాలని తెలిపారు.అనంతరం బడి పిలుస్తుంది కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులకు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపాలని,విద్యతోనే పిల్లల భవిష్యత్తు అభివృద్ధి చెందుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసరావు,గ్రామ పెద్దలు,మహిళలు,ఉపాధి హామీ కూలీలు,తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద బాధితుడుకి సహాయం

**కర్లపాలెం జూన్ 3 (మనసులో మాట)**

రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించామని ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు.కర్లపాలెం మండలం తిమ్మారెడ్డిపాలెం కు చెందిన శవనం శివ నాగేందర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయి గుంటూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్న కారణంగా వైద్య ఖర్చుల నిమిత్తం బాధితుడి కుటుంబ సభ్యులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందజెచేశారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ వివిధ కారణాలతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్న పేదలకు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వారికి అండగా నిలుస్తున్నామని చెప్పారు. తిమ్మారెడ్డి పాలెం కు చెందిన శివ నాగేందర్ రెడ్డి రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో బాధితుడికి హార్దిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరడంతో తమ సభ్యుల ఆదేశాలతో రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం అందజేసి కొంతమేర ధైర్యాన్ని నింపామని చెప్పారు. వివిధ సంఘాల దాతలు స్పందించి బాధితుడికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

మనసులోమాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## లూథరన్ చర్చి ప్రారంభోత్సవ పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల

**రాజుపాలెం, జూన్ 3 మనసులో మాట**

రాజుపాలెం మండలం గణపవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నగరం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన చెన్నకేశవులు...

**రేపల్లె (నగరం )జూన్ 3 మనసు-లోమాట**

మండలంలో శాంతిభద్రతలను పరిరక్షించడంలో శక్తి వంచన లేకుండా పనిచేస్తానని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై చెన్నకేశవులు స్పష్టం చేశారు బుధవారం నగరం మండలం పోలీస్ స్టేషన్కు బదిలీపై వచ్చిన చెన్నకేశవులు బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల న్నారు గ్రామాలలో అనుమానితులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయన్నారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామ





న్నారు ప్రజలు సహకరించాలని తెలియజేశారు నిర్వహిస్తే చర్యలు తప్పు అన్నారు. గంజాయి మత్తు పదార్థాలకు ప్రజలు దూరంగా ఉండాలని పేర్కొన్నారు
ఈ రోజు ఉదయం 11గం.లకు చెన్నకేశవలు యస్ ఐ గా నగరం పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు...

# సైకిల్ యాత్ర నిర్వహిస్తున్న గాదె రమణారెడ్డి

- **25 రోజుల్లో 4,500 కిలోమీటర్లు సైకిల్ సాహస యాత్ర:**

**నాదెండ్ల జూన్ 3 మనసులోమాట**





మండలంలోని చిరుమామిళ్ల గ్రామానికి చెందిన గాదె రమణారెడ్డి 25 రోజుల్లో భారతదేశంలో4,500 కిలోమీటర్లు సైకిల్ సాహస యాత్ర చేసి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా బుధవారం ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ చిన్నప్పుడు సైకిల్ తొక్కటం నేర్చుకోవటం ఒక గొప్ప అన్నారు. ఎన్ని దెబ్బలు తగిలినా లెక్కచేయకుండా ఎన్నో కష్టాలు పడి సైకిల్ నేర్చుకుంటారన్నారు. తోటి వారితో సైకిల్ తొక్కటంలో పోటీలు పడతారన్నారు. పెద్దయ్యాక చాలామంది బైకు మోజులో పడి సైకిల్ ని చిన్నచూపు చూస్తున్నారు అన్నారు దీంతో సైకిల్ పేదవాడి రవాణా సాధనంగానే మిగిలిపోతుంది. కొందరు వచ్చాకులు మాత్రమే సైకిల్ ని సాధన చేస్తున్నారు. కింద ఖర్చు లేకుండా పైగా ఆరోగ్యానికి మేలు చేసే శారీరక వ్యాయామాన్ని ఇచ్చే సైకిల్ ప్రాధాన్యతని గుర్తు చేయాలని జూన్ మూడవ తేదీన ఐక్యరాజ్యసమితి ప్రపంచ సైకిల్ దినోత్సవం నిర్వహిస్తుంది అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు అన్నారు సైక్లింగ్ పోటీలు ర్యాలీలు ఏర్పాటు చేస్తున్నారు అన్నారు. వాహన సౌకర్యానికి గాని హోదాకు సింహం కాదన్నారు. సైకిల్ తొక్కుతూ వెళ్లేవారు అన్నారు అంతేకాదు అందరూ సైకిల్ ఉపయోగించడానికి వీలుగా లండన్లో మౌలిక సదుపాయాలను కల్పించార న్నారు ఆయన నేను 25 రోజుల్లో భారత దేశంలో 4500 కిలోమీటర్లు సైకిల్ యాత్రలో చుట్టేసానన్నారు. ఈ సైకిల్ యాత్రలో పలు రాష్ట్రాల్లో ఎన్నో అనుభూతులు నేర్చుకున్నాను అన్నారు. సైకిల్ తొక్కడం ఆరోగ్యానికి మంచిదని అందరికీ తెలుసు అన్నారు. కొంతమంది ఫిట్నెస్ వ్యాయామాల్లో భాగంగా ఇంట్లోనే జిమ్ లోను కదలకుండా ఉండే సైకిల్ తొక్కుతుంటారన్నారు దానికి బదులు బయట తిరగడానికి ఆఫీస్కు వెళ్ళటానికి కూడా సైకిల్ వాడితే వ్యాయామానికి ప్రత్యేకంగా సమయం కేటాయించవలసిన పని ఉండదు అన్నారు.

## తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**నాదెండ్ల జూన్ 3 మనసులోమాట**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచనల మేరకు మండల పరిధిలో గల అన్ని యూనిట్ ఇన్చార్జిలు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని సాతులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సత్యనారాయణ బుధవారం మాట్లాడుతూ సంస్థాగత కార్యకలాపాలు సమర్ధ నిర్వహణలో భాగంగా ప్రతినెల మొదటి వారంలో యూనిట్ స్థాయి సమావేశాలు నిర్వహించాలి అన్నారు.

## గౌడ సంఘీయుల శ్మశాన వాటికకు హద్దుల నిర్ధారణ, ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు

**కర్లపాలెం, జూన్ 3 మనసులో మాట:**




గౌడ సంఘీయుల హిందూ శ్మశాన వాటికకు హద్దులు నిర్ధారించి, ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ సభ్యుడు తాండ్ర సాంబశివరావు అధికారులను కోరారు. బుధవారం కర్లపాలెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. తన సెగ్మెంట్ పరిధిలోని గౌడ సంఘీయులకు చెందిన శ్మశాన వాటికకు సర్వే నిర్వహించి హద్దులు తేల్చడంతో పాటు సరిహద్దు రాళ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ తహసీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం సమర్పించారు. అలాగే శ్మశాన వాటిక అభివృద్ధిలో భాగంగా ఫెన్సింగ్ ఏర్పాటుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ యారం వనజ, ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావులకు మరో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సమావేశంలో మాట్లాడిన తాండ్ర సాంబశివరావు, మండలంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా మంచినీటి సరఫరాలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. శ్మశాన వాటిక హద్దుల నిర్ధారణ కోసం త్వరలోనే సర్వే నిర్వహించి అవసరమైన చర్యలు చేపడతామని తహసీల్దార్ శ్రీదేవి హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ఫెన్సింగ్ ఏర్పాటుకు నిధుల మంజూరుకు ఎంపీపీ యారం వనజ, ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఇందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నల్లమోతువారిపాలెం గ్రామానికి రెండో విడత జల్ జీవన్ మిషన్ నిధులు, అదనపు వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కోరిన నిధుల మంజూరు ప్రక్రియపై కూడా సమావేశంలో ప్రస్తావించారు. సంబంధిత ఫైళ్లు ఏ స్థాయిలో పెండింగ్లో ఉన్నాయో వివరాలు తెలియజేసి, నిధులు త్వరితగతిన మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను కోరినట్లు తెలిపారు.

# అడవుల్ని తలపిస్తున్న జగనన్న లేఅవుట్లు..

**మనసులో మాట న్యూస్ జూన్ 3 ప్రత్తిపాడు**

ప్రత్తిపాడు గ్రామంలో నాటి వైసిపి ప్రభుత్వం లో ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల కోసం నాటి సిఎం జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన జగనన్న లేఅవుట్లు నేడు అడవుల్ని తలపిస్తున్నాయి. జన నివాసానికి వీలు లేకుండా చుట్టూ దట్టమైన ముళ్ళ పొదలు పెరిగిపోయినాయి. రాత్రి పూట విష సర్పాలు వస్తున్నాయని, చిన్నపిల్లలు వృద్ధులు ఎంతో బాధతో వాపోతున్నారు. ఈ జగనన్న లేఅవుట్లలో అవకతవకలు జరిగాయని మరి కొంతమంది వాపోతున్నారు. అది ఎలా అంటే రాయబడ్డ వారి పాలెం, ఏబీ పాలెం, లో నివసించే వాళ్ళకి కూడా ప్రతిపాడులో ఈ లేఔట్లలో స్థలాలు ఎలా వచ్చినాయి. మరి కొంతమందికి ఉంటానికి ఇల్లు ఉన్న ప్పటికీ కూడా అటువంటి వాళ్లకు కూడా స్థలాలు మంజూరైనాయి ఇవి ఎలా మంజూరయ్యాయి ఎంత మొత్తం చేతులు మారింది. స్థలాలు లేని వాళ్ళు ఇప్పటికీ లేవు అని బాధపడుతుంటే ఉన్నవాళ్లకి ఇలా ఎందుకు జరుగుతుంది. నాడు అడిగేవాడు లేరు నేడు అడుగుతున్నా పట్టించుకోరు. ఇల్లు నిర్మించుకున్న కొంతమంది ఇక్కడ ఎందుకు నిర్మించుకున్నామా అని బాధపడే విధంగా ఉన్నది పరిస్థితి ఎందుకంటే కాలనీ కి వెళ్ళటానికి సరైన రోడ్డు మార్గం లేదు, దోమల బెడద ఎక్కువ, దొంగల భయం ఎక్కువ, అన్నిటికంటే మించి మందుబాబుల వీరంగం ఎక్కువ, ఇక్కడ ఎలా బ్రతికేది అంటూ అక్కడ ప్రజలు వాపోతున్నారు. అయినా ఇప్పుడున్న ప్రభుత్వం వారు ఎటువంటి చర్యలు తీసుకోరు. ఎన్నికల సమయంలో మాత్రం మీకు మేమున్నాం అంటూ తామరాకు మీద నీటి బొట్టు లాగా హామీలు ఇస్తూ వెళతారు. అంటూ ప్రజలు బాధపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు స్పందించి మాకు సరైన రోడ్డు మార్గం నిర్మించి, ఈ పిచ్చి మొక్కలను ఆ స్థల యజమానులు పిలిపించి తొలగించి మాకు ప్రాణ రక్షణ కలిగించండి మహాప్రభూ అని వేడుకుంటున్నారు.



మనసులో మాట
KANCHARLA

# పర్యావరణ పరిరక్షణ కాంక్షిస్తూ నగరంలో ర్యాలీ

**గుంటూరు, జూన్ :3 (మనసులో మాట )**

పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ అన్నారు. జూన్ 5 పర్యావరణ దినోత్సవం సందర్భంగా పోల్యూషన్ కంట్రోల్ బోర్డు మరియు హార్ట్ ఫుల్ సెంటర్ వారి ఆధ్వర్యంలో పాటిబండ్ల సీతారామయ్య స్కూల్ నుండి తారకరామ నగర్ వరకు ప్రజల అవగాహన కొరకు ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీని నగర కమిషనర్ జెండా ఊపి ప్రారంభించి, ప్రజలు విధ్యార్థులతో కలిసి సైక్లింగ్ చేశారు.



ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా గ్రీన్ ఎమిషన్స్ (కర్బన వాయువులు) అధికమౌతున్న నేటి తరుణంలో భవిష్యత్ ను కాపాడుకోవాలంటే మనం పర్యావరణ అనుకూలమైన సైకిల్ వాడకాన్ని ప్రజా రవాణా వ్యవస్థగా మేరుగుపరచుకోవాల్సిన అవసర మెంతైనా ఉందన్నారు. గుంటూరు నగరాన్ని పరిశుభ్రమైన కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రజలు ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి, పర్యావరణానికి అనుకూలమైన అలవాట్లను అలవరచుకోవాలని తెలిపారు. సైకిల్ వినియోగం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగు పడుతుందని, ఇంధన వినియోగం తగ్గి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించడంలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అనేక దేశాల్లో సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్నారని, అదే దిశగా గుంటూరు నగరంలో కూడా సైక్లింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయ దానికి ఆలోచనలు చేస్తామన్నారు. సదరు కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ సి.హెచ్ శ్రీనివాస్, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ.ఈ నజీనా బేగం, హార్ట్ ఫుల్ సెంటర్ రీజనల్ కో ఆర్డినేటర్ రామచంద్ర రావు, ఎన్విరాన్మెంట్ ఎద్యుకేషన్ కో ఆర్డినేటర్ తిరుపతి రెడ్డి, యస్.యస్.యస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ జే. సుదీర్, ఐ.టి.సి నారాయణ, యస్.యస్ సోమశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, విద్యార్ధులు, సీనియర్ సిటిజెన్స్, ప్రజలు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ మొబిలిజేషన్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ


**మనసులో మాట న్యూస్, జూన్ 3 , గుంటూరు.**

జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయము గుంటూరు నందు కమ్యూనిటీ మొబిలిజేషన్ ఆఫీసర్ పోస్ట్ నకు డిప్యూటేషన్ షర్తులతో కూడిన సర్వీస్ lo పనిచేయుటకు నోటిఫికేషన్ తేదీ నాటికి 505 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండి అర్హతలు గల గుంటూరు జిల్లా నందలి ప్రభుత్వ పాఠశాలలో/ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మునిసిపల్ మేనేజ్మెంట్ యందు పనిచేయుచున్న స్కూల్ అసిస్టెంట్ మరియు సెకండరీ గ్రేడ్ టీచర్ల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. సీఎంఓ పోస్టునకు దరఖాస్తులు స్కూల్ అసైన్మెంట్ క్యాడర్ నందు ఐదు సంవత్సరముల సర్వీస్ కలిగి ఉండవలెను. లేదా సెకండరీ గ్రేడ్ టీచర్ కేడర్ నందు 8 సంవత్సరముల వయసు కలిగి ఉండవలెను. స్కూల్ సబ్జెక్టు లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్హత కలిగి ఉండవలెను. పూర్తిచేసిన దరఖాస్తులు 04/06/2026 నుండి 10/06/2026 తేదీన సాయంత్రం ఐదు గంటల లోపు జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయము గుంటూరు నందు కల సమగ్ర శిక్ష కార్యాలయం నందు అన్ని విద్య అర్హత నకలు ధృవపత్రములతో వారు పని చేయుచున్న అధికారి వారి సంతకము చేయించి అందజేయవలసిందిగా తెలియజేయడమైనది. నిర్దేశిత తేదీ తరువాత వచ్చిన దరఖాస్తులు లేదా సరైన మార్గం ద్వారా రానివి పరిగణలోకి తీసుకొనబడవు. ఈ నోటిఫికేషన్ రద్దు చేయుటకు లేదా సవరించుటకు అధికారికి పూర్తి హక్కులు కలవు. పూర్తి వివరము లకు samagrashikaguntur.blogspot.com వెబ్సైట్ నందు లేదా కార్యాలయం నందు సంప్రదించగలరు అని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు

# సిసిఆర్సి కార్డులపై రైతులకు అవగాహన

**భట్టిప్రోలు జూన్ 3 మనసులో మాట**

భట్టిప్రోలు మండలం అద్దేపల్లి రెవెన్యూ పరిధిలోని ఐలవరం గ్రామంలో పంట సాగుదారుల హక్కు పత్రాలపై అవగాహన సదస్సు మరియు 'ఖేత్ బచావో అభియాన్'(పొలం సంరక్షణ ప్రచారం) ను బుధవారం నిర్వహించారు.



ఈ సందర్భంగా అద్దేపల్లి వీఆర్వో లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కౌలు రైతు చట్టం 2019 ప్రకారం కౌలు రైతులు వివిధ పథకాల ద్వారా లబ్ది పొందటానికి సి సి ఆర్ సి కార్డు తీసుకున్న ప్రతి కౌలు రైతు కు11 నెలల వరకు పండించే పంట పై హక్కు కలిగి వుంటాడని తెలిపారు.ఈ కార్డులు అందజేయుటకు కౌలు రైతులను గుర్తించి ప్రతి కౌలు రైతు కు సి సి ఆర్ సి కార్డ్ అందజేయాలని గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. అందులో భాగంగా భట్టిప్రోలు మండల వ్యవసాయ అధికారి బి. బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ కౌలు రైతు కార్డ్ పొందటం ద్వారా ప్రభుత్వం నుంచి పథకాలు వచ్చే అవకాశం ఉంటుందని,అందులో అన్నదాత సుఖీభవ, సున్నా వడ్డీ, పంట రుణాలు,పంటల భీమా,పంట నష్ట పరిహారం,పండించిన పంట అమ్ముకోవడానికి , పంట రుణాలు పొందటానికి ఈ సి సి ఆర్ సి కార్డు ఉపయోగ పడుతుందని తెలిపారు. కావున గ్రామాలలో ప్రతి కౌలు రైతు ఈ కార్డు పొందాలని తెలిపారు. ఈ కార్డు కోసం కౌలు రైతులు మీ సచివాలయం లోని గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలని కోరారు. అదేవిధంగా ఈ కార్యక్రమం గ్రామ స్థాయిలో రైతులకు ప్రత్యక్షంగా ఈ క్రింది కీలక అంశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకునామన్నారు.ఎరువుల సమర్ధవంతమైన మరియు సమతుల్య వినియోగం మరియు అధిక ఎరువుల వాడకం తగ్గింపు. నానో ఎరువులు మరియు జీవ ఎరువుల ప్రోత్సాహం. శాస్త్రీయ పోషక యాజమాన్యం కోసం మట్టి నమూనాల సేకరణ మరియు మట్టి పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం.మట్టి ఆరోగ్యం ఆధారంగా అనువైన మరియు లాభదాయక పంటల గుర్తింపు. పప్పుధాన్యాల మిషన్,నూనెగింజల మిషన్ మరియు పత్తి మిషన్‌పై అవగాహన. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం. రైతులకు ప్రయోజనం చేకూర్చే ప్రభుత్వ పథకాలు మరియు కార్యక్రమాలపై అవగాహన. పి.ఎం.కిసాన్ పథకం మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమం. యూరియా ఆన్‌లైన్ పంపిణీ మరియు యూరియా,డి ఏ పి వ్యవసాయేతర అవసరాలకు మళ్లింపును నిరోధించడానికి ఎరువుల విక్రయాల పర్యవేక్షణ.సూక్ష్మపోషకాల వినియోగం మరియు సమగ్ర పోషక యాజమాన్యం (ఐ యన్ యం) ప్రోత్సాహం. సమతుల్య ఎరువులు,పచ్చిరొట్ట ఎరువులు మరియు సేంద్రియ/జీవ ఉత్పత్తుల వినియోగంలో రైతులకు శిక్షణ ఇచ్చి వారి సామర్థ్యాన్ని పెంపొందించడం. జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు వి ప్రవీణ్,మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలి

**బాపట్ల, జూన్ 3 మనసులో మాట :**

బాపట్ల నియోజకవర్గంలో ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేదుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సూచించారు. బాపట్ల మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని 'నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్' (పీ4) కార్యాలయంలో బుధవారం విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో విద్యుత్ సరఫరా పరిస్థితులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. విద్యుత్ అంతరాయాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేర్కొన్నారు. సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొని నియోజకవర్గంలో అమలవుతున్న పనులు, భవిష్యత్ కార్యాచరణపై ఎమ్మెల్యేకు వివరించారు.



# పాతపాటేశ్వరి అమ్మవారి ఆలయ చైర్మన్ గా చీతిరాల సుబ్బారావు

**గురజాల, జూన్ 03 (మనసులో మాట ):**

గురజాల లోని పాతపాటేశ్వరి అమ్మవారి ఆలయ చైర్మన్ గా చీతిరాల సుబ్బారావు ఎన్నికయ్యారు.ఆలయ పాలక మండలి సభ్యులు గా నిమ్మకాయల సూర్య కుమారి, పోతుల కృష్ణ వేణి,బడి నాగేశ్వరావు,శ్యామల,రెంటాల నాగేశ్వరావు,జక్కా సత్యన్నారాయణ,కాకర్ల శ్రీదేవి ,ఇంకొల్లు గాయత్రి ఎన్నికయ్యారు. బుధవారం స్పెషల్ ఆఫీసర్ లీలావతి పర్యవేక్షణలో పాతపాటేశ్వరి అమ్మవారి ఆలయ నూతన పాలక మండలి ఎన్నిక జరిగింది అని ఈ ఓ పూర్ణ చంద్ర రావు తెలియచేసారు.అనంతరం నూతన పాలక మండలి సభ్యుల చేత స్పెషల్ ఆఫీసర్ లీలావతి ప్రమాణ స్వీకారం చేయించారు.



మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

## పొన్నం ప్రభాకర్ నోరు అదుపులో పెట్టుకోవాలి..

- **తెలంగాణాలో వివిధ సాకులతో జనసేన ప్రభంజనాన్ని ఆప తరమా?**
- **జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రకో-కన్వీనర్ పెంటేల బాలాజి**

**చిలకలూరిపేట జూన్ 3 (మనసులో మాట)**

జనసేన పార్టీ తెలంగాణాలో నిర్వహించతలపెట్టిన తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ జనసేన సాధక్ సమ్మేళనానికి అనుమతి నిరాకరించటం దురదృష్టకమని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి నిరసన వ్యక్తం చేశారు. ఆయన కార్యాలయంలో ఏర్పాటు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ అరచేతిని అడ్డుపెట్టి సూర్యోదయాన్ని ఆపాలని ప్రయత్నించటం ఎంత అవివేకమో.. తెలంగాణాలో జనసేన సభ నిర్వహణను అడ్డుకొని జనసేన ప్రబంజనాన్ని అడ్డుకోవాలని చూడటం అంతే అవివేకమని అభివర్ణించారు. గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ హాల్ లో నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ కంపెనీల సమావేశాలు జరుగుతూనే ఉంటాయని. అప్పుడు ఎప్పుడూ రాని పార్కింగ్ సమస్య జనసేన పార్టీ కార్యక్రమానికి అడ్డంకిగా చూపి నిరాకరించడం సరైన దోరణి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అనుమతి నిరాకరించడం పూర్తిగా రాజకీయ ప్రేరేపిత చర్యే**

కుంటి సాకులు చెబుతూ అధికారులు, ప్రభుత్వ యంత్రాగం జనసేన సభను అడ్డుకోవాలని చూస్తున్నారని బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, సభ నిర్వహించాలనుకున్న జనసేనపై మాత్రమే ఆంక్షలు విధించడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా సెలెక్టివ్ నేరేటివ్స్, హాఫ్ కట్ వీడియోలను ప్రచారం చేస్తూ ముందుగానే సభను అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కొండగట్టు ఆలయ అభివృద్ధి కోసం జనసేన అధినేత పవన్ కల్యాణ్ విరాళం అందించినప్పుడు ప్రాంతీయత గుర్తుకు రాలేదా అని బాలాజి ప్రశ్నించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సభ నిర్వహించాలనుకున్నప్పుడు మాత్రమే ప్రాంతీయ భావోద్వేగాల అంశాన్ని ముందుకు తీసుకురావడం వెనుక ఉద్దేశం ఏమిటని నిలదీశారు. తెలంగాణ సాధక్ సమ్మేళనానికి అనుమతి నిరాకరించడం పూర్తిగా రాజకీయ ప్రేరేపిత చర్యేనని పెంటేల బాలాజి స్పష్టం చేశారు.

# దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యమే కీలకం

- **సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపు**
- **కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై యువత ఉద్యమించాలి**
- **ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది? మోదీ ప్రభుత్వంపై విమర్శలు**
- **రాష్ట్రంలో నిరుద్యోగ భృతి హామీని విస్మరించిన చంద్రబాబు-రామకృష్ణ ధ్వజం**
- **కోటప్పకొండలో ఘనంగా సాగుతున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు**




**నరసరావుపేట జూన్ 03 (మనసులో మాట)::**

దేశాభివృద్ధిలో యువత కీలక భాగస్వామ్యులు కావాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై యువత తిరగబడాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. కోటప్పకొండ లోని షిరిడి సాయి కళ్యాణ మండపంలో జూన్ 1 నుండి 4వ తేదీ వరకు అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి యువజన, విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టి 12 సంవత్సరాలు దాటినా, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా మోసం చేసిందని రామకృష్ణ విమర్శించారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, కనీసం 10 లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయిందని మండిపడ్డారు.భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారతదేశంలో, మతం పేరుతో ప్రజలను విభజిస్తూ దేశాన్ని ముక్కలు చేయడానికి కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దేశ సహజ వనరులను, ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులైన అదానీ, అంబానీలకు దోచిపెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై కూడా రామకృష్ణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అభివృద్ధి పేరుతో లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి వృథా చేస్తున్నారే తప్ప యువతకు ఉపాధి కల్పించడం లేదన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదని, రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు."రాష్ట్రానికి కోట్లు వస్తున్నాయి, కంపెనీలు వస్తున్నాయి" అని ప్రజలను మభ్యపెట్టడమే తప్ప యువతకు ఒరిగిందేమీ లేదన్నారు. ఎన్నికల హామీ అయిన 'నిరుద్యోగ భృతి'ని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో యువత మంచి కార్యాచరణతో ఉద్యమబాట పట్టక తప్పదని స్పష్టం చేశారు.ఈ శిక్షణా తరగతుల కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఏ.మారుతి వరప్రసాద్,మద్దుల వెంకట కోటయ్య, వై.చెంచయ్య,సీజే ప్రతాప్,మాజీ జాతీయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు పాల్గొన్నారు. అలాగే ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, యుగంధర్,ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ సుభాని, ఆఫీస్ బేరర్స్ బాబి, నాగరాముడు, శ్రీనివాస్, శ్రీనివాసులు, ప్రభాకర్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్,కాసా రాంబాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు చంద్ర నాయక్, పెంచలయ్య, పిచ్చయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి బాబురావు, బుదాల శ్రీనివాసరావు, మందపాటి రమణారెడ్డి, కొమ్మిర వెంకటరావు, చెరుకుపల్లి నిర్మల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కౌలు రైతులకు 'గుర్తింపు' ఇవ్వాల్సిందే.. లేదంటే ఉద్యమమే!- ఎం.హరిబాబు

- **కౌలు రైతులకు 'అన్నదాత సుఖీభవ' వర్తింపజేయాలి-రాధాకృష్ణ**

**నరసరావుపేట జూన్ 03 (మనసులో మాట)::**

రాష్ట్రంలో 70 శాతం పైగా ఉన్న కౌలు రైతులందరికీ పారదర్శకంగా గుర్తింపు కార్డులు జారీ చేసి, రాయితీ రుణాలు అందించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నరసరావుపేట లోని పల్నాడు విజ్ఞాన కేంద్రంలో బుధవారం సంఘం జిల్లా అధ్యక్షులు జి.పిచ్చారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 70 శాతం మందికి పైగా కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నప్పటికీ వారి సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకురావడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభానికి రైతులు సిద్ధమవుతున్నా, ఇప్పటి వరకు కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియ చేపట్టలేదని విమర్శించారు. గ్రామ సభలు జరిపి అర్హులైన కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తే రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. వైసిపి హయాంలో కౌలు రైతుల చట్టంలో నెలకొన్న లోపాలు సరిదిద్దుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతో కౌలు రైతుల హక్కులు దెబ్బతింటున్నాయని అన్నారు. కౌలు రైతులకు సాగు ఆధారంగా ఎరువులు అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో అమలు జరగడం లేదన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఎరువుల కొరతతో పంటలు దెబ్బతిని ఆహార భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు రాయితీపై విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మొక్కజొన్న, ధాన్యం కనీస మద్దతు ధర కిలోకు స్వల్పంగా మాత్రమే పెంచడంపై వ్యవసాయ శాఖ మంత్రి హర్షం వ్యక్తం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గత మూడు, నాలుగేళ్లుగా రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని చెప్పారు. కౌలు రేట్లు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ యంత్రాల ఖర్చులు, కూలీ రేట్లు పెరగడంతో కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. గత ఏడాది మిర్చి ధరలు భారీగా పడిపోయిన అంశంపై మాట్లాడుతూ క్వింటా రూ 11781/ కంటే తక్కువ ధరకు మిర్చి అమ్ముకుని నష్ట పోయిన రైతులకు ధరల వ్యత్యాసం కింద ప్రతి క్వింటాకు ధరల వ్యత్యాసం కింద ప్రతి రైతుకు పరిహారం అందజేస్తామని ప్రకటించి అమలు చేయకుండా రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఏడాది మిర్చి ధరలు ఆశాజనకంగా ఉండడంతో విచ్చలవిడిగా కౌలు రేట్లు పెంచుతున్న భూస్వాములపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. కౌలు రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని హరిబాబు పిలుపునిచ్చారు. కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై. రాధాకృష్ణ మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియలో భూ యజమాని సంతకాన్ని తప్పనిసరి చేయడంతో అర్హులైన కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నిబంధన కారణంగా అనేక మంది కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వైసిపి హయాంలో గుర్తింపు పొందిన కౌలు రైతులందరికీ ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతులకు అందజేస్తున్న ‘అన్నదాత సుఖీభవ’ పథకం ప్రయోజనాలను కల్పించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కౌలు రైతుకు ప్రస్తుత వ్యవసాయ సీజన్ కలిపి 3 ఏళ్ల అన్నదాత సుఖీభవ పథకం కింద రూ 60 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నెల చివరి నాటికి కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, సాగు ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంతో పాటు వారు సాగు చేస్తున్న పంటలను ఈక్రాప్‌లో నమోదు చేసే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కౌలు రైతులకు బ్యాంకు రుణాలు, ఇతర వ్యవసాయ ప్రయోజనాలు అందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు పి.మహేష్, లక్ష్మణరావు, షేక్ ఖాసిం, ఎస్ లూథర్ తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట

# సత్తెనపల్లిలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు కన్నా...దివ్వెల

**సత్తెనపల్లి జూన్ 3 (మనసులో మాట)**



సత్తెనపల్లి పట్టణంలో పలు అభివృద్ధి పనులు తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చేపట్టారని తెలుగు దేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం విలేకరులతో శ్రీనివాసరావు మాట్లాడుతూ కన్నా లక్ష్మీనారాయణ సత్తెనపల్లి నియోజకవర్గంలో శాసనసభ్యులు గా ఎన్నిక అయిన వెనువెంటనే ఆయనకు ఉన్న సుధీర్ఘ రాజకీయ పాలన అనుభవంతోను రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో ఆయనకు ఉన్న సత్ సంబంధాలతో సంబంధిత శాఖ మంత్రులతో అనేకసార్లు వ్యక్తిగతంగా బేటీలు నిర్వహించి, ప్రభుత్వ నిధులతో ఒకవైపు అభివృద్ధి చేస్తూనే, మరోవైపు ఆయన స్థాపించిన కన్నా రంగయ్య చారిటబుల్ సంస్థ ద్వారా సొంత నిధులుతో కూడ పలు అభివృద్ధి పనులు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. సత్తెనపల్లి ఆర్. టి. సి బస్ స్టాండ్ నుండి కన్నా అత్యధిక శాతం ప్రయాణికులు తాలూకా బస్ స్టాండ్ లో రోడ్డుకు ఇరువైపులనుంచే ప్రయాణికులు వెళ్ళటాన్ని గమనించటమే కాక, అక్కడ నిలవనీడ లేక ప్రయాణికుల అనేక తీవ్ర ఇబ్బందులు గమనించి ఆ ప్రాంతంలో చక్కగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా బస్సులు నిలిపే విదంగా ఆ ప్రాంతం ను తీర్చి దిద్దటమే కాక అత్యాధినిక పద్దతిలో బస్ షెల్టర్ లు ఏర్పాటు చేయటమే కాక జాతీయత ఉట్టిపడేలాగా 100 అడుగుల జాతీయ జెండా ఏర్పాటు చేశారన్నారు. కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ దరువూరి పౌండేషన్ సంయుక్త నిర్వహణలో కొన్ని మంచినీటి చలివేంద్రాలు మరికొన్ని ప్రభుత్వ నిధులతో మరికొన్ని చాలా దూరదృష్టితో ముందుచూపుతో చక్కటి ఏర్పాట్లు చేశారన్నారు. ఐ లవ్ సత్తెనపల్లి అనే అతి సుందరమైన బోర్డు ఏర్పాటు ఇంకా అనేక విధాలుగా కన్నా మార్క్ అనేది అభివృద్ధి లో చూపించటం జరిగింది అని అన్నారు. అంతేకాకుండ అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆల్కలైన్ వాటర్ పంపిణీ ప్రభుత్వ పాఠశాలల లో చదువుతూ మెరిట్ విద్యార్థులకు ఈ ట్రస్ట్ ద్వారా ఉచితంగా ఉపకార వేతనం అందిస్తున్నారన్నారు. ఇలా వ్యక్తిగత నిధులు ప్రభుత్వ నిధులుతో నియోజకవర్గం అభివృద్ధి లో కన్నా మార్క్ అనేది చూపించటం జరిగిందని కొనియాడారు.





# కోటప్పకొండలో దిగ్విజయంగా చిన్మయారణ్య స్వామీజీ పర్యటన

- **500 మంది మహిళల ఊరేగింపు, పాదుకా పూజ, అనుగ్రహ భాషణం**
- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**

**నరసరావుపేట జూన్ 03 (మనసులో మాట):**

ప్రముఖ ఆధ్యాత్మిక గురువులు చిన్మయానంద మహారాజ్ స్వామీజీ బుధవారం సాయంత్రం కోటప్పకొండ చిన్మయారణ్య ఆశ్రమానికి విచ్చేశారు. స్వామీజీ రాకతో కోటప్పకొండ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. యూటీ జంక్షన్ నుంచి కోటప్పకొండ వరకు భక్తులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మేధా దక్షిణామూర్తిని దర్శించుకొని కోటప్పకొండ సర్కిల్‌లోని శివుని విగ్రహం వద్ద నుంచి సుమారు 500 మంది మహిళలు సంప్రదాయ వస్త్రాలతో ఊరేగింపుగా ఆశ్రమానికి చేరుకున్నారు. ఆశ్రమంలో స్వామీజీకి పాదుకా పూజ నిర్వహించారు. అనంతరం స్వామీజీ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ ఆశ్రమంలో భోజన ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేకు మహిళలు, చిన్నారులు కోలాటం, సాంస్కృతిక కళలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రథోత్సవం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మహిళా భక్తుల సౌకర్యార్థం నరసరావుపేట పట్టణంలోని సత్తనపల్లి రోడ్డులోని విజయ్ కుమార్ కళ్యాణ మండపం వద్ద నుంచి సాయంత్రం 4 గంటలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ, ఎస్ఎస్ఎన్ కాలేజీ ఉపాధ్యక్షులు బత్తుల మురళి,వాసవి మిత్ర మండలి అధ్యక్షులు చేగు వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం చైర్మన్ తాళ్లూరి సత్యనారాయణ, పసుమర్తి శివ నాగేశ్వరరావు, అనుమోలు శ్రీనివాసరావు, కూకుట్ల జగదీష్, కేమెల్ ప్రసాద్, కాకుమాను శ్రీనివాసరావు, బొగ్గరపు మణిదీప్, అప్పారావు తదితరులు కార్యక్రమ నిర్వాహణను విజయవంతం చేశారు.

# పోరాట శక్తిగా యువత ఎదగాలి

**నరసరావుపేట జూన్ 03 (మనసులో మాట)::**

యువత సమాజంలో ఒక పోరాట శక్తిగా ఎదగాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది డాక్టర్ గోదా రమేష్ కుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కోటప్పకొండ శ్రీ షిరిడి సాయిబాబా కమ్యూనిటీ హాల్‌లో భారత జాతీయ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతుల 3వ రోజు కార్యక్రమానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆహ్వానం మేరకు ఆయన అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ యువత క్రమశిక్షణ కలిగి, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సామాజిక బాధ్యతతో మెలగాలన్నారు. నాయకులుగా ఎదగాలనుకునే వారికి సమాజంలోని సమస్యలపై పూర్తి అవగాహన ఉండాలని, ప్రజా సమస్యలపై అనుక్షణం అధికారంతో పోరాడి ప్రజలకు మేలు చేయాలని కోరారు.తనకు ఎస్ఎఫ్ఐ స్థాయి నుంచే ఉద్యమాల పట్ల అవగాహన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ సీనియర్ నాయకులు రామకృష్ణ,ఎమ్మెల్యే అరవిందబాబు చేతుల మీదుగా డాక్టర్ గోదా రమేష్ కుమార్‌ను దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.



# పమిడిమర్రులో భూవివాదం

- **ఒకే కుటుంబంపై గొడ్డళ్లు, కత్తులతో బరితెగించిన దుండగులు.**
- **రక్షణ కల్పించాలని మీడియా ముఖంగా వేడుకోలు**

**నరసరావుపేట జూన్ 03 (మనసులో మాట)::**

పల్నాడు జిల్లా కోటప్పకొండ పరిధిలోని పమిడిమర్రు గ్రామంలో అమానుషం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన బాధితులపై కొందరు వ్యక్తులు గొడ్డళ్లు, కర్రలు, కత్తులతో బరితెగించి దాడికి పాల్పడ్డారు.ఈ దారుణ ఘటనలో తీవ్రంగా గాయపడిన గాలం రవణమ్మ అనే మహిళ ప్రస్తుతం నరసరావుపేట ఆస్పత్రులలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని వారి సొంత స్థలంలో నుంచి కొందరు వ్యక్తులు బలవంతంగా సీసీ రోడ్డు వేసేందుకు ప్రయత్నించారు. దీనిపై బాధితులు ప్రభుత్వ సర్వే అధికారులను పిలిపించి, సరిహద్దులు కొలిపించి సర్వే రాళ్లు వేయించుకున్నారు. అయితే ఆ రాళ్లను గుర్తుతెలియని వ్యక్తులు పీకేయడంతో పాటు, బాధితులపై ఒక్కసారిగా దౌర్జన్యానికి దిగారు. పురుషులు పొలం పనులకు వెళ్లిన సమయంలో ఒంటరిగా ఉన్న మహిళలు, పిల్లలపై అర్ధ రాత్రి 12:30 గంటల వరకు నిందితులు దాడి చేస్తూ, బూతులు తిడుతూ తీవ్రంగా హింసించారు. కొంతమంది మహిళల చీరలు లాగి, జుట్టు పట్టుకుని వీధి అంతా ఈడ్చుకుంటూ వెళ్లారని బాధితులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ దాడిలో గాలం రవణమ్మ అనే మహిళ తలకు గొడ్డలితో నరకడంతో ఆమెకు 12 కుట్లు పడ్డాయి. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉంది. గ్రామంలో అధికార పార్టీ అండ ఉందంటూ, తమను ఎవరూ ఏమీ చేయలేరని నిందితులు వీధుల్లో తిరుగుతూ బహిరంగంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపించారు.చిన్న పిల్లలను కూడా వదలకుండా కొట్టడంతో ప్రాణభయంతో తమ పిల్లలను వేరే ఊర్లకు పంపించేశామని, తామంతా నరసరావుపేటలోని ప్రైవేట్ ఆస్పత్రిలో తలదాచుకున్నామని తెలిపారు. తమపై దౌర్జన్యానికి తెగబడిన వారిలో ప్రధాన ముద్దాయిలుగా సగినాల ఎలమంద (ప్రధాన నిందితుడు),సగినాల శ్రీనివాసరావు, జగ్గయ్య, అంజమ్మ, కోటేశ్వరరావు,కొండలు, బొల్లెమ్మ, బుజ్జమ్మ, రవణమ్మ మరియు కటారి వంశానికి చెందిన మరి కొందరు ఉండట్లో తెలిపారు. ఈ ఘటనపై పోలీస్ అధికారులు స్పందించిన తీరు సరిగా లేదని తమకు న్యాయం చేయాల్సింది పోయి ఊరి నుంచి వెళ్లిపోవాలని ఒత్తిడి తెస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా చేర్చుకోకపోవడంతో తాము ప్రైవేట్ ఆస్పత్రిని ఆశ్రయించాల్సి వచ్చిందని, ఇంతవరకు ఏ అధికారి కూడా తమకు భరోసా ఇవ్వలేదని వాపోయారు. తమ కుటుంబాలకు తీవ్ర ప్రాణహాని ఉందని, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తమకు రక్షణ కల్పించాలని బాధితులు మీడియా ముఖంగా కన్నీటితో వేడుకుంటున్నారు.



# ఆరేళ్ళ పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక శిక్షణ






**జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ**

**బాపట్ల జూన్ 3 (మనసులోమాట)**

జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ బాపట్ల వారి ఆధ్వర్యంలో మొదటి రోజు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం లో భాగంగా ఆధారిత స్క్రీనింగ్ 06 సంవత్సరాలు వయస్సుగల పల్లలపై శిక్షణ కార్యక్రమము పి జి ఆర్ ఎస్ హాల్, కలెక్టరేట్ , బాపట్ల నందు డి. రాధా మాధవి, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారి ఆధ్వర్యంలో సి.డి.పి.ఓలు, మెడికల్ ఆఫీసర్స్, సూపర్వైజర్ లకు శిక్షణ నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమములో ముఖ్యముగా 0-6 సంవత్సరాల పిల్లల కోసం ఏ1 ఆధారిత స్క్రీనింగ్ కార్యక్రమం ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధి, ఆరోగ్య స్థితిని మరింత సమర్థవంతంగా అంచనా వేయడానికి 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు స్క్రీనింగ్ కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోంది.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా పిల్లల ఎదుగుదల, పోషకాహార స్థితి, అభివృద్ధి మైలురాళ్లు, ఆరోగ్య సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించే అవకాశం కలుగుతుంది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ఏ1సాంకేతికత సహాయంతో పిల్లల ఆరోగ్య పరిస్థితిని విశ్లేషించి అవసరమైన సందర్భాల్లో వైద్య సేవలకు అనుసంధానం చేయబడుతుంది.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాలు, ఎదుగుదల సమస్యలు మరియు ఇతర అభివృద్ధి సంబంధిత లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుంది. తల్లిదండ్రులు మరియు సంరక్షకులు ఈ కార్యక్రమానికి సహకరించి, పిల్లలను నిర్దేశిత తేదీలలో అంగన్‌వాడీ కేంద్రం లను సందర్శించి అల్ యాప్ (నవ చేతన) ద్వారా పిల్లల ను స్క్రీనింగ్ ద్వారా ముఖ్యముగా 1.పిల్లలను పరిశీలించి, 2.సంరక్షకులను ప్రశ్నించడం ద్వారా, 3.కిట్స్ ని ఉపయోగించి పిల్లల సమగ్రభివృద్ధి ని అంచనా వేయటం ద్వారా అదేవిధంగా 06 సంవత్సరాలు పిల్లల ను 9 దశలు గా విభజించి AI ఆధారిత ప్రశ్నావళి జనరేట్ అవుతుంది.ఈ యాప్ ద్వారా 21 డిసబల్డ్ డిసిర్డర్స్ ని ప్రారంభ దశలోనే గుర్తించడం జరుగుతుంది.రెండు రోజుల శిక్షణా కార్యక్రమం లో భాగం గా మొదటి రోజు 12 మండలాలకు చెందిన బాపట్ల, పిట్టలవానిపాలెం, కర్లపాలెం, అమర్తలూరు, వేమూరు, చుండూరు, భట్టిప్రోలు, కొల్లూరు, చెరుకుపల్లి, నిజాంపట్నం, రేపల్లె మరియు నగరం మండలాలకు చెందిన సి. డి. పి. ఓ లు, మెడికల్ ఆఫీసర్స్, సూపర్వైజర్ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో శిక్షణ పొందిన ట్రైనర్స్ మరల 5 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని అదేవిధముగా 2వ రోజు శిక్షణ తరగతి తేది. 03.06.2026 న చీరాల నందు నిర్వహించడం జరుగుతుంది అని డి. రాధా మాధవి, జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారిక అధికారి, బాపట్ల వారు తెలియజేయడము జరిగినది.

# పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లించాలి

- **మా కష్టాలు మీకు పట్టవా అంటున్న పారిశుద్ధ్య కార్మికులు**

**బాపట్ల జూన్ 3 (మనసులోమాట)**

బాపట్ల మండలం సూర్యలంక సముద్ర తీరం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు చెల్లించని వైనం.ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడి నెలకు వచ్చే ఎనిమిది వేలు జీతంతో ఇంటిని గడుపుతున్నామని మూడు నెలలుగా జీతాలు లేకపోవడంతో నాన్న అవస్థలు పడుతున్నామని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యాటక కేంద్రంగా ఉన్న సూర్యలంక తీరం వద్ద ఎప్పటికప్పుడు చెత్తను సేకరించి పరిశుభ్రత కల్పిస్తూ పర్యాటకులకు పరిశుభ్రమైన ప్రదేశాలను అందిస్తున్న మాకు



జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణకు భారంగా మారిందంటున్న కార్మికులు.మా బాధను స్వయంగా పరిశీలించి మాకు జీతాలు చెల్లించాలని అధికారులను కోరుతున్నామన్నారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శిని జీతాలు చెల్లించాలని కోరుతుంటే ఇప్పుడు ఇస్తాం అప్పుడు ఇస్తామంటూ నెలలు గడుపుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు. మొన్న బీచ్ స్విమ్మర్లు జీతాలు రావడం లేదని ఆగిపోయారు నేడు పారిశుద్ధ్య కార్మికుల జీతాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు అధికారులు ఏం చేస్తున్నారు. వారి జీతాలు కూడా అగాయా ? పెద్ద పెద్ద అధికారుల జీతాలు నెల మొదట్లోనే పడతాయి కాబట్టే వారికి చిరు ఉద్యోగుల కష్టాలు తెలియవు వారికి మా ఆవేదన తెలిస్తే నెలల తరబడి మా జీతాలపై వివక్షత చూపించరని సూర్యలంక తీరం పారిశుద్ధ్య కార్మికులు ఆందోళనలు చెందుతున్నారు.

# మత్స్యపురి కాలనీలో ఎండాకాలం జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం



**బాపట్ల జూన్ 3: మనసులో మాట:**

బాపట్ల పట్టణంలోని మత్యపురి కాలనీలో సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి రజని కాలనీలోని చిన్నారులతో కొంత సమయం గడిపి, ఎండాకాలం లో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఎదురయ్యే సమస్యలు, తగినంత నీరు తాగడం, శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం, పోషకాహారం తీసుకోవడం వంటి అంశాలపై పిల్లలకు సూచనలు చేశారు. అనంతరం చిన్నారులకు మజ్జిగ ప్యాకెట్లు, స్నాక్స్ పంపిణీ చేసి ఆనందపరిచారు. అలాగే జీవరాశుల పట్ల ప్రేమాభిమానాలను చాటుతూ గోమాతకు ఆహారం అందజేశారు.ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, సమాజంలో అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.

# చుండూరు ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్



**చుండూరు జూన్ 03(మనసులో మాట):**

చుండూరు మండలం ఎస్ఐ గా అనిల్ కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. అనిల్ కుమార్ గతంలో చీరాల వన్ టౌన్ ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై చుండూరు మండలం వచ్చారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరుపుకుండా కట్టుదుట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. పేకాటలు కోడిపందాలు ఎక్కడన్నా మండలంలో జరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. మండలంలో ట్రాఫిక్ కు అంతరాయాలు లేకుండా కార్యచరణ చేపడుతున్నామన్నారు. పోలీస్ సిబ్బంది బాధ్యతలు చేపట్టిన అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రెవిన్యూశాఖ ద్వారా కౌలు రైతుల కార్డుల పంపిణీ



- **రైతులతో మాట్లాడుతున్న కోఆర్డినేటర్.**

కొల్లూరు జూన్ 03(మనసులో మాట): ఈపూరు లో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమమును నిర్వహించినట్లు కొల్లూరు ఏఓ బుష్ తెలిపారు. బుధవారం క్రాపలో జరిగిన సమావేశంలో జిల్లా రైతు శిక్షణా కేంద్రం, కోర్డినేటర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్ పాల్గొని మాట్లాడారు. రైతులు రసాయన ఎరువులను భూసార పరీక్షల ఆధారంగా సిఫారసు చేసిన మోతాదులో మాత్రమే వినియోగించాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువుల సాగు ద్వారా భూమిలో సేంద్రియ కార్బన్ శాతాన్ని పెంచుకోవడంతో పాటు రసాయన ఎరువుల వినియోగాన్ని కూడా తగ్గించుకోవచ్చని అన్నారు.

# బాపట్ల నియోజకవర్గంలో ఇసుక మాఫియాకు రెక్కలు




- **అంత పై వాడి ఆశీస్సులు ఉంటున్న నాయకులు**

**జూన్ 3 బాపట్ల (మనసులోమాట)**

తూర్పు పిన్ని బోయిన వారి పాలెం లో రాత్రి సమయంలో ఇసుక మాఫియా.సూర్యుడు అస్తమిస్తే చాలు ట్రాక్టర్లతో సిద్ధమవుతున్న ఇసుక మాఫియా.గత పది రోజుల నుంచి పడమర పిన్ని పోయిన వారి పాలెం ఆనుకుని ఉన్న నాగరాజు కాలవ కట్టను ఇసుక మాఫియా రాత్రి సమయంలో ట్రాక్టర్లు జెసిపిలతో ఇసుక దిబ్బల తవ్వి లక్షలు గడుస్తున్న ఇసుక మాఫియా. ఇంచు మించు 500 ట్రక్కుల ఇసుక తవ్వి ప్లాట్లకు అమ్మినట్లు గ్రామ ప్రజలు చెబుతున్నారు.డ్రైనేజీ అధికారుల పూర్తి సహాయ సహకారాలు ఇసుక మాఫియాకి అందిస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు చెబుతున్నారు. మైనింగ్ అధికారుల నిర్లక్ష్యం... వాగు కట్టలు వదలని ఇసుక మాఫియా. అధికారం మాది ఈ సమయంలో సంపాదించుకోపోతే ఇంకా ఎప్పుడు మేము సంపాదించుకునేది అన్న నాయకులు..నియోజకవర్గంలోని ఒక బడా నాయకుడు అండతో రాత్రి సమయంలో ఇసుకతోవ్వుతున్న ఆ వ్యక్తి ఎవరో?జిల్లా కలెక్టర్ దీని పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఖరీఫ్ సీజన్ సమయంలో వర్షాకాలంలో వరద ప్రవాహం వల్ల ఇసుక గుట్ల తోవి అమ్ముకోవడం వలన వాగు గట్లకు గండ్లు పడి ఖరీఫ్ పంట మొత్తం వరద ప్రవాహంతో పొలాలలో ఉన్న పంట మొత్తం మునిగిపోవడం వల్ల ఎక్కువ మోతాదులో పంట నష్టం జరుగుతుందని రైతులు చెబుతున్నారు, ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన ఇసుక మాఫియాకి అడ్డుకట్ట వేసే అధికారే లేకుండా పోయే....బాపట్ల నియోజకవర్గంలో తూర్పు పిన్ని బోయిన వారి పాలెం ఇసుక మాఫియా గురించి ప్రత్యేక చెప్పుకుంటున్న నియోజకవర్గ ప్రజలు..ఈ కథనంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుతున్నారు.

# వేటపాలెం జీడిపప్పు షాపులో శక్తి టీం అవగాహన కార్యక్రమం



**వేటపాలెం జూన్ 3 మనసులో మాట**

బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల సబ్ డివిజన్ శక్తి టీం ఆధ్వర్యంలో వేటపాలెంలోని అనంత భారత్ క్యాషూ షాపులో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి టీం సభ్యురాలు సీహెచ్ సునీత, షాపు యజమాని ప్రతి వెంకట సుబ్బారావు మరియు అక్కడ పనిచేస్తున్న మహిళలకు శక్తి యాప్ వినియోగం, అత్యవసర పరిస్థితుల్లో దానిని ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలపై వివరించారు. అలాగే 112, 1098, 181, 1072 హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాధాన్యతను తెలియజేశారు. కొత్తగా ప్రారంభించిన "ఆపరేషన్ దండాయన్" కార్యక్రమం, సైబర్ నేరాల నివారణపై కూడా అవగాహన కల్పించారు. వేసవి సెలవుల్లో పిల్లలు పెద్దలకు తెలియకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సెల్‌ఫోన్ వినియోగాన్ని తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సూచించారు. అదేవిధంగా పిల్లలకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పిస్తూ, వారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తల్లి దండ్రులకు సూచించారు.కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు, షాపు యజమాని ప్రతి వెంకట సుబ్బారావుకు శక్తి టీం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాధనం లూటీ.. 'సూపర్ సిక్స్' మహా మోసం

- **చంద్రబాబు వెన్నుపోటు పాలనకు రెండేళ్లు**
- **ఈ నెల 4 నుండి 12 వరకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా 'వెన్నుపోటు నిరసన' కార్యక్రమాలు**
- **వైఎస్సార్‌సీపీ పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి ఆగ్రహం**






**నరసరావుపేట జూన్ 03 (మనసులో మాట):**

కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కావస్తున్నా, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చకుండా ప్రజలను ఘోరంగా వంచించారని పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ధ్వజమెత్తారు. స్థానిక గుంటూరు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమక్షంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" నిరసన కార్యక్రమాల పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'సూపర్ సిక్స్' పేరుతో చంద్రబాబు మహా మోసానికి తెరలేపారని, సంపద సృష్టిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఈ రెండేళ్లలోనే ఏకంగా రూ. 3,47,000 కోట్లు అప్పులు చేశారని మండిపడ్డారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో తెచ్చిన ప్రతి పైసాను డీబీటీ ద్వారా రూ. 2,77,000 కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లో వేసి లెక్క చెప్పారని, కానీ ఈ కూటమి ప్రభుత్వం తెస్తున్న లక్షల కోట్ల అప్పులు ఎటు పోతున్నాయో అర్థం కావడం లేదని, ప్రజలకు పైసా ఇవ్వకుండా ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రెండేళ్ల కాలంలో నెలకు రూ.3000 నిరుద్యోగ భృతి లేదా 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను వంచించారని, డీఎస్సీలో 18 వేల ఉద్యోగాల నియామకాలను అవినీతి మయం చేశారని డాక్టర్ గోపిరెడ్డి విమర్శించారు. 'తల్లికి వందనం' కింద కేవలం ఒక్క ఏడాది మాత్రమే నిధులు ఇచ్చి ఆరు లక్షల మంది పిల్లలకు పథకంలో కోత పెట్టారని, కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా ఉన్న వాటిలో మరో ఆరు లక్షల పెన్షన్లను రద్దు చేసి పేదల పొట్ట కొట్టారని ఆరోపించారు. అలాగే మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని చెప్పి ఇంతవరకు రూపాయి ఇవ్వలేదని, 'అన్నదాత సుఖీభవ' కింద ఏడాదికి రూ. 20 వేలు ఇస్తామని చెప్పి కేంద్ర ప్రభుత్వ వాతాతో సంబంధం లేకుండా కేవలం రూ.5000 మాత్రమే (అది కూడా ఒక్క ఏడాది) ఇచ్చి రైతులను మోసం చేశారని, ఉచిత బస్సు పథకం పేరుతో కేవలం కొన్ని బస్సులు మాత్రమే కేటాయించి మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎండగట్టారు.ఈ చంద్రబాబు ప్రజావంచనకు నిరసనగా ఈనెల 4వ తేదీ నుండి 12వ తేదీ వరకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసనలు చేపట్టనున్నట్లు డాక్టర్ గోపిరెడ్డి ప్రకటించారు.ఇందులో భాగంగా జూన్ 4న రొంపిచర్ల ప్రధాన కూడలిలో టిడిపి మేనిఫెస్టోలు, చంద్రబాబుపవన్ కళ్యాణ్ సంతకాల బాండ్లు, పత్రికా ప్రకటనల కాపీల దహనం చేస్తామని,జూన్ 5న నరసరావుపేట మండలంలో నిరసన కార్యక్రమాలు ఉంటాయని అలాగే జూన్ 12న నరసరావుపేట పట్టణంలో నియోజకవర్గ స్థాయిలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీఓ కి వినతిపత్రం సమర్పిస్తామని పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నరసరావుపేట,రొంపిచర్ల మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాలపై కన్నేసిన కబ్జాదారులు.. అధికారుల మౌనం



**వేటపాలెం జూన్ 3 మనసులో మాట**

ప్రధాన ద్వారం వద్ద రేకుల షెడ్‌పై వివాదం.. పక్కనే అనుమతి లేని బేస్‌మెంట్ నిర్మాణంపై అనుమానాలు వేటపాలెం మండలంలోని చల్లారెడ్డిపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని వివేకానంద కాలనీలో ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన రేకుల షెడ్‌తో పాటు, దాని పక్కనే ఖాళీ స్థలంలో నిర్మించిన బేస్‌మెంట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. ఈ నిర్మాణాలకు సంబంధించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్లు, స్థల యాజమాన్య వివరాలపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

కాలనీ ప్రవేశ ప్రాంతంలో ఏర్పాటు చేసిన రేకుల షెడ్‌కు ఏ ప్రాతిపదికన అనుమతులు ఇచ్చారు, విద్యుత్ మీటర్‌ను ఏ నిబంధనల ప్రకారం మంజూరు చేశారు అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అలాగే షెడ్ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో బేస్‌మెంట్ నిర్మాణం ఎలా చేపట్టారు, దీనికి సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశాలను అధికారులు పరిశీలించాలని కాలనీవాసులు కోరుతున్నారు ఇప్పటికే కాలనీ ప్రధాన గేటు వద్ద ఒకటి, కాలనీ బయట మరోటి మొత్తం రెండు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, వాటి కారణంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయాల్లో మహిళలు బయటకు వెళ్లడానికి కూడా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొందని చెబుతున్నారు.

ప్రధాన ద్వారం వద్ద ఉన్న రేకుల షెడ్‌లో అక్రమ మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఫిర్యాదులు గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తగిన చర్యలు కనిపించలేదని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో కాలనీలో అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.



విచ్చలవిడిగా ఎన్ఓసీలు ఇస్తున్న పంచాయతీ సెక్రెటరీ చల్ల రెడ్డిపాలెం పంచాయతీ

# విద్యుత్ కోతలు తాగునీరు లేక అల్లాడుతున్న జనం

## అనధికార విద్యుత్ కోతలతో బేజారు




**చిలకలూరిపేటజూన్03(మనసులోమాట):** పట్టణంలో గత కొన్ని రోజులుగా ముందస్తు సమాచారం లేకుండా విపరీతంగా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. అసలు ఏ కారణంతో కరెంట్ తీస్తున్నారో తెలియక పట్టణ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఎండలు, మరోవైపు అప్రకటిత కోతలతో ఇళ్లలో ఉండలేక జనం నరకం చూస్తున్నారు.

**చుక్క నీరు దొరక్క తాగునీటి అవస్థలు**

ఈ విద్యుత్ కోతల ప్రభావం పట్టణంలోని తాగునీటి సరఫరాపై తీవ్రంగా పడింది. కరెంట్ లేకపోవడంతో మున్సిపల్ వాటర్ పంపింగ్ కేంద్రాలు సజావుగా పనిచేయడం లేదు. ఫలితంగా పట్టణంలోని మెజారిటీ ప్రాంతాలకు సకాలంలో మంచినీరు అందడం లేదు. గొంతు ఎండిపోతున్నా చుక్క నీరు దొరకని పరిస్థితి ఏర్పడిందని, దీనివల్ల రోజువారీ పనులన్నీ నిలిచిపోయాయని స్థానికులు వాపోతున్నారు.

**వోల్టేజ్ హెచ్చుతగ్గులు, కాలిపోతున్నమోటార్లు**

విద్యుత్ సరఫరాలో తీవ్రమైన వోల్టేజ్ హెచ్చుతగ్గులు అప్ అండ్ డౌన్ ఏర్పడుతున్నాయి. ఈ లోవోల్టేజ్ సమస్య కారణంగా మున్సిపల్ పరిధిలోని 9ఎం ల్ టీ బోర్డులు (మోటార్ ప్యానెల్ బోర్డులు) పూర్తిగా కాలిపోయాయి. ప్రభుత్వ ఆస్తులకే కాకుండా, ప్రజల ఇళ్లలోని గృహోపకరణాలు కూడా ఈ వోల్టేజ్ ఫ్లక్చుయేషన్స్ వల్లపాడవుతున్నాయని పట్టణవాసులు ఆందోళన చెందుతున్నారు.

**బిల్లుల వసూళ్లలో ఉన్నశ్రద్ధ.. సేవలలో శూన్యం**

విద్యుత్ శాఖ అధికారుల తీరుపై ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఒక నెల కరెంట్ బిల్లు కట్టడం ఆలస్యమైతే చాలు నోటీసులు ఇవ్వకుండానే ఇళ్లకొచ్చి కరెంట్ కట్ చేస్తామంటూ హడావుడి చేసే అధికారులు, తాము ఎదుర్కొంటున్న ఇంత పెద్ద సమస్యపై మాత్రం ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వసూళ్లపై ఉన్న శ్రద్ధ, నిరంతర విద్యుత్ సరఫరాపై లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారుల విజ్ఞప్తి ఈ సమస్యపై మున్సిపల్ అధికారులు స్పందిస్తూ పట్టణంలో చాలా ప్రాంతాలకు మంచినీరు సరఫరా కాకపోవడానికి విద్యుత్ అంతరాయాలే ప్రధాన కారణమని స్పష్టం చేశారు. కరెంట్ సప్లై నిరంతరాయంగా ఉంటేనే ప్రజలందరికీ పుష్కలంగా తాగునీరు అందించగలమని తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, తక్షణమే విద్యుత్ సమస్యను పరిష్కరించి పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పించాలని కోరుతున్నారు.

# చిన్మయ అమృత యాత్ర లో పాల్గొన్న మర్రి రాజశేఖర్ దంపతులు




**చిలకలూరిపేటజూన్03(మనసులోమాట):** చిన్మయ మిషన్ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "చిన్మయ అమృత మహోత్సవాలు" పురస్కరించుకొని నిర్వహిస్తున్న "చిన్మయ అమృత యాత్ర" చిలకలూరిపేటకు విచ్చేసిన సందర్భంగా పట్టణంలోని చిన్మయ మిషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్, లలితమ్మ దంపతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ... స్వామి చిన్మయానంద సరస్వతి ప్రవచనాలు ప్రపంచవ్యాప్తంగా 27 దేశాలకు వ్యాపించి ప్రజల్లో జ్ఞానోదయాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. జ్ఞానం ద్వారా మంచి సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, ప్రజలు జ్ఞానవంతులైతే ప్రపంచం అద్భుతంగా మారుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో కనిపిస్తున్న హింస, స్వార్థం, ఉగ్రవాదం వంటి అనేక రుగ్మతలకు మూల కారణం జ్ఞానలేమేనని అన్నారు. భగవద్గీత, ఉపనిషత్తులు, వేదాలు వంటి హిందూ ధర్మ గ్రంథాల్లో ఉన్న గొప్ప సందేశాలను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో స్వామి చిన్మయానంద సరస్వతి ప్రారంభించిన ఈ ఆధ్యాత్మిక ఉద్యమం నేడు ప్రపంచవ్యాప్తంగా 27 దేశాలలో విస్తరించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు.హిందూ ధర్మ ప్రచారం, మానవాళి శ్రేయస్సు కోసం తమ జీవితాలను అంకితం చేసి సేవ చేస్తున్న చిన్మయ మిషన్ సభ్యులందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు, రంగారావు, పమిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రావిపాడు ఎస్‌బీఐ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం

## ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ పి.రవి కుమార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ నిఖిలేష్ యండమూరి

## యువత, స్థానిక ప్రజల నుండి విశేష స్పందన.. పాల్గొన్న రెడ్ క్రాస్ ప్రతినిధులు



**నరసరావుపేట జూన్ 03 (మనసులో మాట)::** సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ, కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్)లో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రావిపాడు శాఖ ఆధ్వర్యంలో నరసరావుపేటలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. స్థానిక ప్రజలు, యువత ఈ శిబిరంలో పాల్గొని పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రీజినల్ మేనేజర్ పి.రవి కుమార్, ప్రముఖ అష్యూర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ నిఖిలేష్ యండమూరి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ పి.రవి కుమార్ మాట్లాడుతూ వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక సేవలోనూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని కొనియాడారు.రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం అసాధ్యమని, ఒకరు ఇచ్చే రక్తమే మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని పేర్కొన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని ఒక బాధ్యతగా భావించి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.అతిథిగా పాల్గొన్న అష్యూర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ నిఖిలేష్ యండమూరి మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో సకాలంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎస్‌బీఐ రావిపాడు శాఖ అత్యంత బాధ్యతాయుతంగా సామాజిక దృక్పథంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. శిబిర నిర్వహణలో కీలక పాత్ర పోషించిన రెడ్ క్రాస్ పల్నాడు జిల్లా చైర్మన్ ఎమ్మార్ శేషగిరి రావు, వైస్ చైర్మన్ కేఎంఎస్వీ శ్రీనివాస గుప్తా మాట్లాడుతూ కేవలం లాభనష్టాలతో కూడిన ఆర్థిక లావాదేవీలే కాకుండా సమాజం పట్ల తమకున్న బాధ్యతను గుర్తించి బ్యాంక్ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచే ఎస్‌బీఐ నేడు ప్రాణదాతగా ముందడుగు వేయడం వారి ఉన్నతమైన విలువలకు నిదర్శనమని కొనియాడారు. సేకరించిన రక్తాన్ని నిరుపేద రోగులకు,అత్యవసర చికిత్స పొందుతున్న వారికి అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శిబిరాన్ని విజయవంతం చేసిన ఎస్‌బీఐ రావిపాడు శాఖ బ్రాంచ్ మేనేజర్ దుర్గా నాగ మల్లేశ్వర రావుకి రెడ్ క్రాస్ తరపున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పల్నాడు జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐ-1 గా బాధ్యతలు స్వీకరించిన సామినేని ఆంథోనీ రాజు



**నరసరావుపేట జూన్ 03 (మనసులో మాట)::** పల్నాడు జిల్లా పోలీస్ శాఖలో కీలకమైన స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) సీఐ 1 గా సామినేని ఆంథోనీ రాజు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలను చేపట్టారు. ఆంథోనీ రాజు కి పోలీస్ శాఖలో సుదీర్ఘమైన,అపారమైన సేవా అనుభవం ఉంది. గతంలో ఆయన ప్రకాశం జిల్లా ఒంగోలు తాలూకాతో పాటు పలు పోలీస్ స్టేషన్లలో ఎస్సై గా విజయవంతంగా సేవలందించారు. ఆ తర్వాత ప్రమోషన్ పొంది ప్రత్యేక అమలు విభాగం (ఎస్ఈబి), నేర పరిశోధన శాఖ (సిఐడి) వంటి అత్యంత కీలకమైన విభాగాలలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ)గా విధులు నిర్వహించి తనదైన ముద్ర వేశారు.విధి నిర్వహణలో నిబద్ధత,సమర్థవంతమైన నాయకత్వ పటిమ, క్లిష్ట పరిస్థితులను సైతం చాకచక్యంగా ఎదుర్కోవడంలో ఆంథోనీ రాజుకి పోలీస్ శాఖలో మంచి గుర్తింపు ఉంది.ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటూ, శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమించే అధికారిగా ఆయన పేరుగాంచారు. తన సుదీర్ఘ అనుభవంతో పల్నాడు జిల్లా పోలీస్ శాఖకు ఆయన మరింత సమర్థవంతమైన సేవలను అందిస్తారనే విశ్వాసాన్ని తోటి ఉన్నతాధికారులు వ్యక్తం చేశారు.

మనసులో మాట

# గ్రామ పంచాయతీల స్వయం సత్తాక ఆదాయ వనరులే చెత్త నుంచి సంపద.




**కారంపూడి, జూన్ 3 ( పల్నాడు జిల్లా ) మనసులో మాట : -**
నిధుల కొరతతో కొట్టుమిట్టాడుతున్న గ్రామపంచాయతీ లకు స్వయంగా ఆదాయ వనరులు సమకూర్చుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తడి, పొడి చెత్త నుండి ఆదాయం పొందవచ్చునన్న చేసిన ఆలోచనకు పర్యావసానమే చెత్త నుండి ఆదాయ వనరులు. పారిశుద్ధ్య నిర్వహణ అనేది గ్రామపంచాయతీల ప్రాథమిక బాధ్యత అయితే, పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా సంపద సృష్టించడం అనేది గ్రామపంచాయతీల చరిత్రలో నూతన అధ్యాయంగా మారనుంది. మనం రోజు గృహ అవసరాల తర్వాత పారేసే చెత్తతో వివిధ రకాల పద్ధతిలో ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని చేస్తున్న ప్రయత్నమే ఈ చెత్త నుండి సంపద సృష్టి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల నిర్వహణ విధానంలో అత్యంత ఆధునిక పోకడలతో అమలు చేస్తూ భారతదేశ స్థాయిలో విశిష్ట గుర్తింపు పొందింది. తొలుత జిల్లాకు పది పంచాయతీలను ఎంపిక చేసి మోడల్ పంచాయతీలుగా తీర్చిదిద్ది, ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్లో అన్ని పంచాయతీలలో చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఘన వ్యర్థాల నిర్వహణ కొరకు సాలిడ్ ప్రాసెసింగ్ సెంటర్ పేరుతో షెడ్లను నిర్మించుకొని వాటికి అవసరమైన సౌకర్యాలను సమకూర్చుకొంటున్నారు. ఇంకా ఉపాధి హామీ నిధులతోను షెడ్లు నిర్మించుకోవచ్చు అని, ఆ షెడ్ లో పనిచేసే గ్రీన్ అంబాసిడర్ లకు జీతాలు, షెడ్ పరిసర ప్రాంతాల్లో చదును చేసుకొనుటకు, కంపోస్టు తొట్ల నిర్మాణం చేపట్టుటకు నిధులను వాడుకొనుటకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయి. దీనికి అదనంగా షెడ్డు వద్ద ఘన వ్యర్థాల నిర్వహణ సేకరణ మరియు రవాణా కొరకు కావలసిన నిధుల సౌకర్యాలకు 15వ ఆర్థిక సంఘం మరియు పెర్ఫార్మన్స్ నిధులను ఉపయోగించుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. ఇవే నిధులతో చెత్త బుట్టలను, మూడు చక్రాల రిక్షాలను, టాయిలెట్ సౌకర్యాలను, షెడ్డు కు పరిసర ప్రాంతాలకు కరెంటు,నీటి సౌకర్యం కొరకు ఈ నిధులలో వెసులుబాటును ప్రభుత్వం పంచాయతీలకు కల్పించింది. ఇలా ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన ఈ షెడ్ ల పరిశీలన కొరకు మండల కేంద్రమైన కారంపూడి కి మంగళవారం డి ఎల్ పి ఓ,బబ్రు నాయక్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బబ్రు నాయక్ మాట్లాడుతూ ప్రతి 1000 మంది జనాభాకు లేదా 250 కుటుంభాలకి ఒక మూడు చక్రాల తడి,పొడి చెత్తను సేకరించే తొట్టి బండ్లను 15 ఆర్థిక సంఘం నిధుల నుండి కానీ ఎస్ ఏ సి నిధుల ద్వారా గాని కొనుగోలు చేసి అందజేయడం జరుగుతుందని ఒక్కొక్క రిక్షాకు ఒక్కొక్క గ్రీన్ అంబాసిడర్ ఉంటాడని తెలియజేశారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు బ్రోచర్ను ఆవిష్కరించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల




**సత్తెనపల్లి, జూన్ 03 (మనసులో మాట):**
సత్తెనపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి చంద్రబాబు నాయుడు ఎలక్షన్లకు ముందు సంక్షేమ పథకాలు అందిస్తానని వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత వెన్నుపోటు పొడిచారని, నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను తెలియజేయాలని, ఈ కార్యక్రమంలో భాగంగా రేపు మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రతి వ్యక్తికి చంద్రబాబు చేసిన ద్రోహాన్ని తెలియపరచాలని, తద్వారా రానున్న రోజుల్లో ప్రజల్లో అవగాహన వచ్చి కూటమి ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తారని,వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని, ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలియజేశారు.

# ఎంపీ ల్యాడ్స్ పనులు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశం



**బాపట్ల జూన్ 3 మనసులో మాట:**
ఎంపీ ల్యాడ్స్ నిధులతో జిల్లాలో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపీ ల్యాడ్స్, ఏపీ సీపీడీసీఎల్, రైల్వే శాఖల పనుల పురోగతిపై బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఎంపీ ల్యాడ్స్ నిధులతో మొత్తం 106 అభివృద్ధి పనులకు ఆమోదం లభించగా, వాటిలో 47 పనులు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించినవని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికీ ప్రారంభం కాని పనులపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, టెండర్ ప్రక్రియను పూర్తి చేసి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పూర్తయిన పనుల ఫొటోలు సమర్పించడంతో పాటు ప్రారంభోత్సవాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సీసీ రోడ్లు, ఆర్ అండ్ బీ పనులు, ఆర్వో ప్లాంట్లు, కమ్యూనిటీ హాళ్లు, కాలువలు, వాటర్ పైప్లైన్లు, కల్చరల్ హాళ్లు తదితర పనులను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అవసరమైతే పార్లమెంట్ సభ్యులతో చర్చించి అదనపు నిధులు సమకూర్చుకోవాలని సూచించారు.అనంతరం పీఎం సూర్య ఘర్ మఫ్ట్ బిజ్లీ యోజన అమలుపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, జిల్లాలో 6,020 గృహాలను తనిఖీ చేసి వెండర్లకు అప్పగించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 5,464 గృహాల్లో సోలార్ ప్యానెల్ల ఏర్పాటు పూర్తయిందన్నారు. పర్చూరు మండలం కారంచేడులో పనుల పురోగతి సంతృప్తికరంగా లేదని పేర్కొంటూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. మోడల్ సోలార్ గ్రామం కార్యక్రమం కింద జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో పెండింగ్లో ఉన్న 1,621 దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి వారం నిర్దేశిత లక్ష్యాలను చేరుకునే విధంగా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. రైల్వే శాఖ చేపడుతున్న పనులపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. రోడ్ సేఫ్టీ ప్రాజెక్టులు, రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్కు అప్పగించిన పనులకు అవసరమైన అనుమతులన్నీ జారీ చేసినందున, 15 రోజుల్లో పనులు ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని రైల్వే అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఏపీ సీపీడీసీఎల్ ఎస్ఈ ఆంజనేయులు, సీపీఓ షాలేము రాజు, మైన్స్ ఏడీ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, పీఆర్ ఈఈ రాజన్ బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పొన్నం ప్రభాకర్ నోరు అదుపులో పెట్టుకోవాలి..

- తెలంగాణాలో వివిధ సాకులతో జనసేన ప్రబంజనాన్ని ఆప తరమా?
- జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రకో-కన్వీనర్ పెంటేల బాలాజి



**అనుమతి నిరాకరించడం పూర్తిగా రాజకీయ ప్రేరేపిత చర్యే**

**చిలకలూరిపేట జూన్ 3 (మనసులో మాట)**
జనసేన పార్టీ తెలంగాణాలో నిర్వహించతలపెట్టిన తెలంగాణ నవ నిర్మాణ సంకల్ప సభ జనసేన సాధక్ సమ్మేళనానికి అనుమతి నిరాకరించటం దురదృష్టకమని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కోకన్వీనర్ పెంటేల బాలాజి నిరసన వ్యక్తం చేశారు. ఆయన కార్యాలయంలో ఏర్పాటు నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ అరచేతిని అడ్డుపెట్టి సూర్యోదయాన్ని ఆపాలని ప్రయత్నించటం ఎంత అవివేకమో.. తెలంగాణాలో జనసేన సభ నిర్వహణను అడ్డుకొని జనసేన ప్రబంజనాన్ని అడ్డుకోవాలని చూడటం అంతే అవివేకమని అభివర్ణించారు. గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ హాల్ లో నిత్యం ఎన్నో సాంస్కృతిక, రాజకీయ, కార్పొరేట్ కంపెనీల సమావేశాలు జరుగుతూనే ఉంటాయని. అప్పుడు ఎప్పుడూ రాని పార్కింగ్ సమస్య జనసేన పార్టీ కార్యక్రమానికి అడ్డంకిగా చూపి నిరాకరించడం సరైన దోరణి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుంటి సాకులు చెబుతూ అధికారులు, ప్రభుత్వ యంత్రాగం జనసేన సభను అడ్డుకోవాలని చూస్తున్నారని బాలాజి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, సభ నిర్వహించాలనుకున్న జనసేనపై మాత్రమే ఆంక్షలు విధించడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా సెలెక్టివ్ నేరేటివ్స్, హాఫ్ కట్ వీడియోలను ప్రచారం చేస్తూ ముందుగానే సభను అడ్డుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కొండగట్టు ఆలయ అభివృద్ధి కోసం జనసేన అధినేత పవన్ కల్యాణ్ విరాళం అందించినప్పుడు ప్రాంతీయత గుర్తుకు రాలేదా అని బాలాజి ప్రశ్నించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సభ నిర్వహించాలనుకున్నప్పుడు మాత్రమే ప్రాంతీయ భావోద్వేగాల అంశాన్ని ముందుకు తీసుకురావడం వెనుక ఉద్దేశం ఏమిటని నిలదీశారు. తెలంగాణ సాధక్ సమ్మేళనానికి అనుమతి నిరాకరించడం పూర్తిగా రాజకీయ ప్రేరేపిత చర్యేనని పెంటేల బాలాజి స్పష్టం చేశారు. గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ హాల్ లో మిగతా అన్ని కార్యక్రమాలకు లేని పార్కింగ్ సమస్యలు, కేవలం జనసేన సభకే ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నోరు అదుపులో పెట్టుకోవాలని, ఉమ్మడి ఆంధ్ర లో అన్న దమ్ముల్లా ఉన్న వాళ్ళు విడిపోతే బాధతో 11 రోజులు తినలేదు అని కళ్యాణ్ గారు అంటే దాన్ని కూడా తప్పుగా ఎలా చూస్తారు, తెలంగాణ ఏర్పడ్డాక రాజకీయ పార్టీలు రాజకీయ నాయకులు బాగుపడ్డారు కానీ ప్రజలకు ఏమి ఒరిగింది లేదు అని బాలాజి ఎద్దేవా చేసారు హాఫ్ కట్ వీడియోలతో కుట్రలు చేస్తూ, ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టే వారిపై చర్యలు తీసుకోకుండా.. శాంతియుతంగా సభ నిర్వహించాలనుకున్న జనసేనపై ఆంక్షలు విధించడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణాలో జనసేన పార్టీ ప్రభంజనాన్ని ఎవరూ అడ్డుకోలేరని బాలాజి ధీమా వ్యక్తం చేశారు.

మనసులో మాట

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

- **బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి డి. శ్రీనివాస్**



**బాపట్ల జూన్ 3 మనసులో మాట:**
బాపట్ల జిల్లావ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణను ఒక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని, అందులో భాగంగా విస్తృతంగా వృక్షారోహణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పారిశ్రామిక ప్రాంతాలలో గ్రీన్ బెల్ట్ అభివృద్ధి చేపట్టాలని నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారి డి. శ్రీనివాస్‌ను ఆయన కార్యాలయంలో కౌన్సిల్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పలు ప్రతిపాదనలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి మరియు భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు డిఇఓ దృష్టికి తీసుకెళ్లారు. నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ సమర్పించిన వినతిపత్రంపై జిల్లా విద్యాశాఖాధికారి డి. శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి కనీస బాధ్యతని పేర్కొన్నారు. జూన్ 5న రానున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో పండ్ల మొక్కలను నాటేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సంస్థ నిర్వాహకులకు సూచించారు. అయితే కేవలం మొక్కలను నాటడమే కాకుండా, అవి వృక్షాలుగా మారేంతవరకు వాటి సంరక్షణ బాధ్యతలను కూడా సంస్థ సభ్యులే క్షుణ్ణంగా పర్యవేక్షించాలని ఆయన కోరారు. పాఠశాల విద్యార్థుల్లో కూడా పర్యావరణంపై అవగాహన కల్పించేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఎపిసి డాక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, ఎన్ డి సి చైర్మన్ ఆవల వెంకటేశ్వర్లు, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ బి. శరత్ బోస్, సంస్థ ప్రముఖ సభ్యులు గురజాల శ్రీనివాసరావు, సురేంద్ర, కుర్ర భగవాన్, ఎన్విరాన్మెంటల్ కోఆర్డినేటర్ జోష్ణ తదితరులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తాము చేసే కృషిని వివరించారు.

## బాపట్లలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం



**బాపట్ల జూన్ 3 మనసులో మాట :**
బాపట్ల జిల్లా మేజిస్ట్రేట్, బాపట్ల పురపాలక సంఘ ప్రత్యేక అధికారి డా. వి. వినోద్ కుమార్ ఆదేశాల మేరకు, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ సూచనలతో బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని ఉమ్మారెడ్డి సరోజినీదేవి కాలనీ, వివేకానంద కాలనీలలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్" ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. పురపాలక కమిషనర్ ఎం. చంద్ర మోహన్ ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది విస్తృత స్థాయిలో శుభ్రత పనులు చేపట్టారు. కాలనీలలోని ప్రధాన, అంతర్గత రహదారులపై ఊడ్చివేత, చెత్త తొలగింపు, డ్రైనేజీలలో పేరుకుపోయిన పూడిక, ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగునీటి ప్రవాహానికి అడ్డంకిగా ఉన్న చెత్తను తొలగించారు. డ్రైనేజీలను పూర్తిస్థాయిలో శుభ్రపరచి మురుగునీరు సజావుగా ప్రవహించేలా చర్యలు తీసుకున్నారు. అలాగే రోడ్ల పక్కన ఉన్న చెత్త కుప్పలు, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా కమిషనర్ ఎం. చంద్ర మోహన్ పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వార్డులో ప్రతిరోజూ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, డ్రైనేజీల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావరణం అత్యంత అవసరమని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పురపాలక సంఘం ఏర్పాటు చేసిన చెత్త సేకరణ వ్యవస్థను వినియోగించాలని కోరారు. డ్రైనేజీలలో ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను వేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ చేవూరి కరుణాతో పాటు ఇతర పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ వాటర్ పోలో పోటీలకు 'సుబ్బరాయ అండ్ నారాయణ' విద్యార్థి జగదీష్ ఎంపిక



**నరసరావుపేట జూన్ 03 (మనసులో మాట)::**
స్థానిక శ్రీ సుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల ఫైనల్ బీకాం కంప్యూటర్స్ విద్యార్థి ఎస్.జగదీష్ జాతీయ స్థాయి సీనియర్స్ ఆక్వాటిక్ వాటర్ పోలో పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు శనివారం (30052026) నాడు కళాశాల స్విమ్మింగ్ పూల్ వేదికగా ఆంధ్రప్రదేశ్ అమెచ్యూర్ ఆక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సీనియర్స్ (స్త్రీ, పురుషుల) వాటర్ పోలో జట్టు ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికల్లో జగదీష్ అద్భుత ప్రతిభను కనబరిచి, ఆంధ్రప్రదేశ్ సీనియర్స్ పురుషుల ఆక్వాటిక్ వాటర్ పోలో జట్టులో స్థానం సంపాదించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.ఎస్.సుధీర్ తెలియజేశారు. ఎంపికైన జగదీష్ జూలై నెలలో తమిళనాడులో జరగబోయే ప్రతిష్టాత్మక పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. చెన్నై, కట్టన్ కులాతూర్‌లోని ఎస్.ఆర్.ఎమ్. ఐ.ఎస్.టి టి.కె.పరివేదర్ ఆక్వాటిక్ కాంప్లెక్స్‌లో జూలై 7 (మంగళవారం) నుండి జూలై 12 (శుక్రవారం) వరకు నిర్వహించనున్న 79వ జాతీయ సీనియర్స్ ఆక్వాటిక్ వాటర్ పోలో 2026 పోటీలలో ఇతడు పాల్గొనబోతున్నాడు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై కళాశాల కీర్తిని దశదిశలా చాటిన విద్యార్థి ఎస్. జగదీష్‌ను కపలవాయి విజయ్ కుమార్ (కళాశాల పాలకవర్గ అధ్యక్షులు), నాగసరపు సుబ్బరాయ గుప్తా (సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్), బత్తుల మురళీధరరావు (వైస్ ప్రెసిడెంట్), ఊటుకూరు వెంకట అప్పారావు (జాయింట్ సెక్రెటరీ) మరియు పాలకవర్గ సభ్యులు, డాక్టర్ పి. శ్రీనివాస సాయి (కళాశాల వైస్ ప్రిన్సిపాల్), డాక్టర్ యక్కల. మధుసూదనరావు (వ్యాయామ అధ్యాపకులు), జి.సురేష్ (విద్యార్థి పర్సనల్ ట్రైనింగ్ కోచ్) అభినందించారు. వీరితో పాటు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు జగదీష్ జాతీయ పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## రావిపాడులో ఉచిత మెగా వైద్య-రక్తదాన శిబిరం




- **ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**
- **నరసరావుపేట జూన్ 03 (మనసులో మాట)::**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నరసరావుపేట రీజియన్, పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నరసరావుపేట మండలం రాయపాడు గ్రామంలో ఉచిత మెగా వైద్యరక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఒకరి రక్తంతో మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ఇలాంటి శిబిరాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయడంతో పాటు రక్తదానంపై అవగాహన కల్పిస్తాయని తెలిపారు. ఎస్‌బీఐ నరసరావుపేట రీజియన్, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. శిబిరంలో గ్రామస్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎస్‌బీఐ అధికారులు, రెడ్ క్రాస్ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.